వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 14

సోమవారం, డిసెంబర్ 4, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

సీఎం పదవికి కేసీఆర్ రాజీనామా

ఆమోదించిన గవర్నర్.. సొంత వాహనంలో ఎర్రవెల్లికి

హైదరాబాద్: ఎన్నికల ఫలితాల అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆదివారం సాయంత్రం గవర్నర్ తమిళిసైకి అధికారుల ద్వారా తన రాజీనామా లేఖను పంపించారు. కేసీఆర్ రాజీనామాను గవర్నర్ తమిళిసై ఆదివారం రాత్రి ఆమోదించారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కేసీఆర్‌కు గవర్నర్ సూచించారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం లేఖను విడుదల చేసింది. గవర్నర్‌కు రాజీనామా లేఖను పంపించిన అనంతరం కేసీఆర్ ప్రగతిభవన్ నుంచి బయటకు వచ్చి.. ప్రభుత్వ వాహనంలో కాకుండా తన సొంత వాహనంలో గజ్వేల్ నియోజకవర్గం ఎర్రవల్లిలోని ఇంటికి వెళ్లారు.

కాంగ్రెస్‌కు జైకొట్టిన జనం

తెలంగాణ శాసనసభ ఎన్నికల యుద్ధంలో ప్రజలే విజయం సాధించారు. హామీలన్నింటినీ నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం. గెలుపోటములతో సంబంధం లేకుండా సిద్ధాంతపరమైన పోరాటం కొనసాగిస్తాం.- రాహుల్ గాంధీ



64 సీట్లతో ఘనవిజయం.. ఫలితాన్నిచ్చిన 'మార్పు' నినాదం

- అధికార పార్టీపై వ్యతిరేకత ప్రభావం
- 39 సీట్లకే పరిమితమైన బీఆర్ఎస్..
- 8 స్థానాలతో బలం పెంచుకున్న బీజేపీ
- 7 చోట్ల గెలుపుతో ఎంఐఎం పట్టు పదిలం
- కాంగ్రెస్ పొత్తుతో ఒక సీట్లో సీపీఐ గెలుపు
- ఖాతా తెరవని సీపీఎం, బీఎస్పీ, జనసేన
- గజ్వేల్‌లో కేసీఆర్, కొడంగల్‌లో రేవంత్ విజయం..
- బండి సంజయ్, ఈటల రాజేందర్ ఓటమిపాలు

కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన విజయాన్ని అమరవీరులకు అంకితం చేస్తున్నాం. 30 లక్షల మంది నిరుద్యోగుల పట్టుదల ఈ విజయంలో ఇమిడి ఉంది. వారందరికీ కృతజ్ఞతలు. మిత్రుడు భట్టి విక్రమార్కతోపాటు సీనియర్ నేతలు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి, దామోదర రాజనర్సింహా, వి.హనుమంతరావు, శ్రీధర్‌బాబు, మధుయాస్కీ తదితరుల సహకారంతో విజయం సాధించాం. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, పేదలను ఆదుకోవడానికి, తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికే ప్రజలు ఈ విజయాన్ని పార్టీకి కట్టబెట్టారు.
- రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ ఓట్లు(శాతం)	బీఆర్ఎస్ ఓట్లు(శాతం)	బీజేపీ ఓట్లు(శాతం)	ఎంఐఎం ఓట్లు(శాతం)
92,35,792 (39.40%)	87,53,924 (37.35%)	32,57,511 (13.90%)	5,19,379 (2.22%)

ముఖ్యమంత్రిగా రేవంత్..? డిప్యూటీ సీఎంగా భట్టి..?

ప్రభుత్వ ఏర్పాటు, ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఈ నెల 9న నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ నేతలు చెప్పినా ప్రస్తుత పరిస్థితుల్లో వీలైనంత తొందరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఇందుకోసం కాంగ్రెస్ శాసనసభాపక్ష నేతను ఎన్నుకోడానికి ఈ రోజు (ఆదివారం) రాత్రే సమావేశాన్ని నిర్వహించేలా ఏర్పాట్లు జరిగినటప్పటికీ రేపటికి వాయిదా పడింది. ప్రస్తుతానికి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాత్రమే ప్రమాణ స్వీకారం చేసి క్యాబినెట్ విస్తరణ కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన జరిపేలా ప్రాథమికంగా నిర్ణయం జరిగింది. అందులో భాగంగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలు వివరించి టైమ్ తీసుకోనున్నారు. వీలైతో సోమవారమే ఇద్దరి ప్రమాణ స్వీకారణ కార్యక్రమాన్ని ఫిక్స్ చేసేలా గవర్నర్‌ను కోరనున్నారు. కాంగ్రెస్ వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క రాజ్‌భవన్‌లో సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర చరిత్రకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని పూర్తిస్థాయి క్యాబినెట్ ఏర్పడేలా విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించేలా కసరత్తు జరుగుతున్నది. సోనియాగాంధీతో పాటు రాహుల్, ప్రియాంక, మల్లికార్జున్ ఖర్గే, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రుల్ని సైతం ఈ కార్యక్రమానికి ఆహ్వానించాలనుకుంటున్నది. రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా వీలైనంత తొందరగానే ఈ ప్లానింగ్ వర్కవుట్ అయ్యేందుకు వీలుగా ఆయా స్థాయిల్లో నేతలు కసరత్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో సంపద కొంత మంది చేతుల్లోకి వెళ్లడం సహించని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరతాం.
- భట్టి

త్రీ చీర్స్



సెమీఫైనల్స్ పోరులో బీజేపీ ఘనవిజయం మధ్యప్రదేశ్‌లో బంపర్ మెజారిటీ రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌ల్లోనూ జయకేతనం కాంగ్రెస్ చేజారిన ఆ రెండు రాష్ట్రాలు

"బీజేపీకి మద్దతుగా నిలిచినందుకు తెలంగాణ సోదర, సోదరీమణులకు నా ధన్యవాదాలు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో బీజేపీకి మద్దతు పెరుగుతూ వస్తోంది. మన 'రోజు' వచ్చేదాకా ఈ ట్రెండ్ ఇలాగే సాగుతుంది. తెలంగాణతో బీజేపీ బంధం విడదీయరానిది. ఇక్కడి ప్రజల కోసం అవిశ్రాంతంగా పనిచేస్తాం. అలుపెరగకుండా పనిచేసిన ప్రతీ బీజేపీ కార్యకర్తను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా" - 'ఎక్స్'లో మోదీ

నేడు సీఎల్పీ భేటీ

- ఉదయం 9:30 గంటలకు హెూటల్ ఎల్లా వేదికగా సమావేశం
- సీఎం ఎంపిక కోసం అభిప్రాయాలు తీసుకోనున్న పరిశీలకులు
- ఆదివారం రాత్రికే హైదరాబాద్‌కు చేరుకున్న కొత్త ఎమ్మెల్యేలు
- వారి అభిప్రాయాలను ఖర్గే, రాహుల్‌లకు వివరించనున్న డీకే
- ఈనెల 9 నాటికి 'పని' పూర్తిచేసి ప్రభుత్వ ఏర్పాటు
- ఆదివారం రాత్రి గవర్నర్‌ను కలసిన డీకే, ఠాక్రే, రేవంత్, ఉత్తమ్‌ల బృందం
- ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ లేఖ
- నేడే సీఎం, ఒకరిద్దరు మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించవచ్చనే ప్రచారం

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ.. నూతన ప్రభుత్వ ఏర్పాటులో భాగంగా సోమవారం పార్టీ శాసనసభాపక్ష (సీఎల్పీ) సమావేశాన్ని నిర్వహించనుంది. హైదరాబాద్‌లోని ఎల్లా హెూటల్ వేదికగా ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ భేటీలో సీఎం ఎంపికపై కొత్త ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పర్యవేక్షణలో, ఇతర ఏఐసీసీ ముఖ్యుల సమక్షంలో ఈ సమావేశం జరగనుంది. దీనికోసం కాంగ్రెస్ కొత్త

- మిగతా 2వ పేజీలో

డీజీపీపై ఈసీ సస్పెన్షన్ వేటు

- ఎన్నికల కోడ్ ఉల్లంఘించి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిని అంజనీకుమార్ కలవడంపై ఆగ్రహం
- రేవంత్‌ను కలిసిన అదనపు డీజీలు సంజయ్‌కుమార్ జైన్, మహేశ్ భగవత్‌లకు నోటీసులు

నూతన డీజీపీగా రవిగుప్తాకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు

హైదరాబాద్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు డీజీపీ అంజనీకుమార్‌పై కేంద్ర ఎన్నికల సంఘం సస్పెన్షన్ వేటు వేసింది. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెలువడకముందే అంజనీకుమార్‌తోపాటు అదనపు డీజీలు సంజయ్‌కుమార్ జైన్, మహేశ్ భగవత్‌లు

- 2వ పేజీలో

నిరంజన్‌రెడ్డి కాన్వాయ్‌పై దాడి

వనపర్తి న్యూటౌన్: భారాస అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డి కాన్వాయ్‌పై కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. ఫలితాల సరళిని అంచనా వేసిన ఆయన 12వ రౌండ్ నడుస్తుండగా లెక్కింపు కేంద్రం నుంచి తిరిగి బయల్దేరారు. ఈ సమయంలో కాంగ్రెస్ సానుభూతిపరులు 'మంత్రి బై బై..' అంటూ నినాదాలు చేశారు. అందులోనే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కారును అడ్డగించే ప్రయత్నం చేశారు. మరికొందరు చేతులతోనే కారు ముందు, వెనక అద్దాలను ధ్వంసం చేశారు. పోలీసులు గుంపును చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో కొందరు కారు వెంట పడ్డారు. కారులో నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

ఎదురుదెబ్బలు గుణపాఠంగా తీసుకుంటాం

2 లో

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం: హరీశ్‌రావు

2 లో

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం: హరీశ్‌రావు

హైదరాబాద్: 'రెండు పర్యాయాలు బీఆర్ఎస్‌కు అవకాశమిచ్చిన ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించారు. ప్రజల నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ పాలన సాగాలని కోరుకుంటున్నా. ఈ ఎన్నిక సమరంలో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా రేయింబవళ్లు శ్రమించిన మా పార్టీ శ్రేణులు, ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు'అని హరీశ్‌రావు ఆదివారం ట్వీట్ చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన విజేతలతో పాటు కాంగ్రెస్ పార్టీకి అభినందనలు. బీఆర్ఎస్ కార్యకర్తల కఠోర శ్రమకు కృతజ్ఞతలు. అధికారమున్నా లేకున్నా మనం తెలంగాణ ప్రజల సేవకులం. మన మాతృభూమి కోసం చిత్తశుద్ధితో పోరాడుదాం. కోరుట్ల ప్రజలకు ప్రత్యేకించి శుభాకాంక్షలు'అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్'లో పేర్కొన్నారు.

ఎదురుదెబ్బలు గుణపాఠంగా తీసుకుంటాం: కేటీఆర్

హైదరాబాద్: 'గతంలో కంటే మంచి మెజారిటీతో విజయం సాధిస్తామనే ఆశాభావంతో ఎన్నికలకు వెళ్లాం. ఆగస్టు 21న కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి ఇప్పటివరకు 60 లక్షల మంది పార్టీ కార్యకర్తలు ఎంతో కష్టపడి శ్రమించి నప్పటికీ మేం ఆశించిన ఫలితం రాలేదు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని ఆశిస్తు న్నాం.119 అసెంబ్లీ స్థానాలకు 39 సీట్లలో గెలిపించి ప్రతిపక్ష పాత్ర పోషించాలని మమ్మల్ని ప్రజలు ఆదేశించారు. ఆ పాత్రను సమర్థవంతంగా, బాధ్యతగా నిర్వహిస్తాం. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రభుత్వాన్ని ఎంత సమర్థవంతంగా, విశ్వాసంగా నడిపామో, ప్రతిపక్షంగా కొత్తపాత్ర కూడా అదే పద్ధతిలో నిర్వర్తిస్తాం. పార్టీ ఆవిర్భావం నుంచి 23 ఏళ్లుగా ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయి. ఈ ఎదురుదెబ్బలను ఒక గుణపాఠంగా తీసుకొని, నేర్చుకోవాల్సినవి నేర్చుకుని ముందుకు సాగుతాం..'అని భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తాం: 'పార్టీ తరఫున ఎన్నికైన శాసనసభ్యులందరికీ శుభాకాంక్షలు. వారి గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు. సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణితి ప్రదర్శించి, ప్రజా తీర్పును శిరోధార్యంగా భావించి రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు పంపారు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తాం. వెంటనే ఇరుకున పెట్టే ప్రయత్నం చేయబోం. కుదురుకునేంత వరకు వేచిచూస్తాం. పదేళ్లు అధికారంలో ప్రజలకు సేవలందించిన మేము ప్రతిపక్ష పాత్రలో కూడా అలవోకగా ఇమిడిపోతాం. ప్రజల పక్షాన వారి గొంతుకై ప్రశ్నిస్తాం. కొత్త ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి..'అని కేటీఆర్ అన్నారు.

ఇది ఓ చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమే..: 'తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం సాగించి అనుకున్న లక్ష్యాన్ని సాధించాం. ప్రజల దయతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేశాం. ఎన్నికల ఫలితాలు కొంత నిరాశ పరిచినా బాధ, అసంతృప్తి లేదు. రాజకీయాల్లో స్థిత ప్రజ్ఞత అవసరం. గెలుపోటములు సహజం. గెలుపోటములను సమానంగా తీసుకోవాలని కేసీఆర్ చెప్పిన మాటలు శిరోధార్యం. ఈ ఓటమి చిన్న స్పీడ్ బ్రేకర్ మాత్రమే. ఓటమిపై సమీక్ష జరుపుకొని చిన్న చిన్న మార్పులు చేసుకొని కేసీఆర్ నాయకత్వంలో పార్టీని ముందుకు తీసుకెళ్తాం. ప్రజల మన్ననలు తిరిగి పొందుతాం. ఓటమిపై ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదు..'అని చెప్పారు.

దృఢ సంకల్పంతో ముందుకు సాగుతాం: 'తెలంగాణ ప్రజల శ్వాసగా కొనసాగించిన ప్రస్థానాన్ని మరింత దృఢ సంకల్పంతో ముందుకు కొనసాగిస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదు. హైదరాబాద్ మహానగరం, మెదక్ జిల్లా అండగా నిలిచాయి. కరీంనగర్‌లో ఐదు సీట్లు గెలిచాం. దేవరకద్రతో పాటు కొన్నిచోట్ల స్వల్ప తేడాతో పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. అనూహ్యంగా మా మంత్రులు కూడా ఓడిపోయారు. సింగరేణిలో కార్మిక సంక్షేమం కోసం ఎంతో చేశాం. వారసత్వ ఉద్యోగాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలన్నీ చేసినా అక్కడ కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచారు. ఇలాంటివి సమీక్షించుకొని ముందుకు పోవలసి ఉంది. కేసీఆర్ నాయకత్వంలో సర్వశక్తులు ఒడ్డి పోరాటం చేద్దాం..'అంటూ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, వారికి తమ పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వానికి సహకరించిన అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జనసేనకు ఘోర పరాభవం

పోటీచేసిన 8 స్థానాల్లో ఓటమి.. అన్నిచోట్లా డిపాజిట్లు గల్లంతు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. బీజేపీతో పొత్తులో భాగంగా 8 సీట్లలో పోటీచేసినా ఆ పార్టీ అభ్యర్థులు అన్ని చోట్లా ఓడిపోయారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ డిపాజిట్లు కోల్పోయారు. మొత్తంగా కలిపి కొన్ని వేల ఓట్లు మాత్రమే సాధించగలిగారు. తమ పార్టీకి పట్టు ఉండడంతో పాటు, గెలిచే అవకాశాలున్న స్థానాలను కూడా జనసేన డిమాండ్ చేసి తీసుకుందని సీట్ల సర్దుబాటు సమయంలోనే ఆయా స్థానాల్లోని బీజేపీ నాయకులు విమర్శించారు. ఎన్నికల్లో జనసేన అభ్యర్థులకు క్షేత్రస్థాయిలో సహకరించే పరిస్థితి లేదంటూ కూడా కొందరు స్థానిక నాయకులు స్పష్టంచేసిన విషయం తెలిసిందే. జనసేన తరఫున కూకట్‌పల్లిలో ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్, తాండూరులో నేమూరి శంకర్‌గౌడ్, కోదాడ నుంచి మేకల సతీశ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌లో లక్ష్మణ్‌గౌడ్, ఖమ్మం నుంచి మిర్యాల రామకృష్ణ, కొత్తగూడెంలో లక్కినేని సురేందర్‌రావు, వైరాలో డాక్టర్ తేజావత్ సంపత్‌నాయక్, అశ్వారావుపేట నుంచి ముయబోయిన ఉమాదేవి పోటీచేశారు. కూకట్‌పల్లిలో ప్రేమ్‌కుమార్‌కు అత్యధికంగా 39,830 ఓట్లు రాగా, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ పోటీచేసిన తాండూరులో మూడువేలకు పైగా మాత్రమే వచ్చాయి. కోదాడలో 1,200 ఓట్లు, నాగర్‌కర్నూల్‌లో 1,800 ఓట్లు, ఖమ్మంలో 1,500 ఓట్లు, కొత్తగూడెంలో 1,800, వైరాలో 2,600, అశ్వారావుపేటలో 2,200 ఓట్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులకు వచ్చాయి. తెలంగాణలో అంతగా పట్టు, గుర్తింపు లేని జనసేనకు ఎనిమిది సీట్లు కేటాయించడం వల్ల తమకు రాజకీయంగా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందని బీజేపీ నేతలు పెదవి విరుస్తున్నారు. జనసేన రాష్ట్రంలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీ కాకపోవడంతో ఎన్నికల్లో పోటీకి 'కామరీన్స్ సింబల్'దక్కలేదు. ఆ పార్టీకి గతంలో కేటాయించిన గాజు గ్లాస్ సింబల్‌కూడాను ఈసీ కేటాయించకపోవడంతో, అభ్యర్థులంతా ఇండిపెండెంట్లుగానే బరిలో నిలిచారు. జనసేనకు కేటాయించిన ఎనిమిది సీట్లలో తమ పార్టీ నేతలు పోటీచేసి ఉంటే కనీసం రెండు, మూడు అయినా గెలిచే అవకాశాలుండేవని బీజేపీ నాయకులు వాపోతున్నారు. కూకట్‌పల్లి, తాండూరు, తదితర సీట్లు జనసేనకు కేటాయించడం పట్ల ఆయా చోట్ల బీజేపీ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఇంత చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.

నేడు సీఎల్పీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేలంతా ఆదివారం రాత్రే హైదరాబాద్‌కు చేరుకున్నారు.

భేటీ తర్వాత అభిప్రాయం పరిధిలోకి..

పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించాక సీఎం ఎంపిక, మంత్రివర్గ కూర్పు అంశం అధిష్టానం పెద్దల చేతికి వెళ్లనుంది. డీకే బృందం ఎమ్మెల్యేలతో భేటీ పూర్తికాగానే ఢిల్లీ వెళ్లనున్నట్టు సమా చారం. అక్కడ ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలతో సమాలోచనలు జరిపి సీఎం ఎవరన్న దానిపై నిర్ణయం తీసుకోనున్నారు. తర్వాత సీఎం రేసులో ఉన్న ఇతర నేతలను ఢిల్లీకి పిలిపించి బుజ్జగించి, ఏకాభిప్రాయం సాధిం చే అవకాశం ఉందని తెలిసింది. తర్వాత మరోమారు ఎమ్మె ల్యేలతో సమావేశం నిర్వహించి లాంఛనంగా సీఎల్పీ నాయకుడి ఎంపికను పూర్తి చేయనున్నారు. ఈ నెల 9వ తేదీకల్లా ఈ ప్రక్రియ అంతా పూర్తిచేసి ఎల్బీ స్టేడియం వేదికగా ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించవచ్చని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

సోమ, మంగళవారాల్లోనే ప్రమాణ స్వీకారం?

ఎక్కువ రోజులు పొడిగించకుండా సోమవారం లేదా మంగళవారమే సీఎంతోపాటు ఒకరిద్దరు మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశాలు కూడా ఉన్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. సోమవారం సీఎల్పీ భేటీ తర్వాత డీకే శివకుమార్, ఇతర పెద్దలు ఇక్కడి నుంచే ఢిల్లీ పెద్దలతో మాట్లాడి, నేరుగా గవర్నర్‌ను కలసి రాజ్‌భవన్‌లోనే ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పూర్తి చేస్తారనే చర్చ జరుగుతోంది. ఇదే జరిగితే ఈనెల 9 నాటికి మంత్రివర్గాన్ని కూర్చి పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ సభలో మంత్రుల ప్రమాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పోలీసుల పేరిట లేఖ ఫేక్: సీఎంగా రేవంత్‌రెడ్డి సోమవారం ప్రమాణస్వీకారం చేస్తారని, ఆ కార్యక్రమానికి రాహుల్, ప్రియాంక వచ్చే అవకాశం ఉందని, ఇందుకోసం తగిన భద్రత ఏర్పాటు చేయాలంటూ పోలీసు ఉన్నతాధికారుల పేరిట ఓ లేఖ వైరల్‌గా మారింది. అయితే అది ఫేక్ అని టీపీసీసీ వర్గాలు ప్రకటించాయి.

సీఎంపై సోమవారమే స్పష్టత: ఉత్తమ్

గవర్నర్‌ను కలవడానికి ముందు ఎల్లా హోటల్ వద్ద ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మా ట్లాడారు. సోమవారం సీఎల్పీ సమావేశం జరగనుందని, సీఎం ఎవరన్నదానిపై స్పష్టత వస్తుందని చెప్పారు. ఈ విషయంలో తన అభిప్రా యాన్ని సమావేశంలోనే వెల్లడిస్తానని, బయ ట చెప్పనని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ విజయం ప్రజల విజయమని అభివర్ణించారు.

గవర్నర్‌ను కలసిన కాంగ్రెస్ నేతలు

ఫలితాల అనంతరం హైదరాబాద్‌లోని ఎల్లా హోటల్‌లో సమావేశమైన కాంగ్రెస్ నేతలు.. రాత్రి 9 గంటల సమయంలో రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ తమిళిసైను కలిశారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ పరిశీలకులు దీపాదాస్‌మున్షీ, కేజీ జార్జ్ తదితరులు రాజ్‌భవన్‌కు వెళ్లిన బృందంలో ఉన్నారు. తమకు 65 మంది సభ్యుల మద్దతు ఉందని, ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ వారు గవర్నర్‌కు లేఖ అందజేశారు. తర్వాత రాజ్‌భవన్ ఎదుట డీకే శివకుమార్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.

జెయింట్ కిల్లర్!

కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్‌రెడ్డిలను ఓడించిన వెంకటరమణారెడ్డి

నోటు, మద్యం పంచబోనని తీర్మానం

జెడ్పీ చైర్మన్‌గా మద్యం, ఇసుక మాఫియాపై పోరాటం

ప్రజా ఉద్యమాల సహకారంతో అనూహ్య విజయం

హైదరాబాద్/ కామారెడ్డి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి పెను సంచల నం సృష్టించారు. కామారెడ్డి నుంచి సీఎం కేసీఆర్ (బీఆ ర్ఎస్), రేవంత్‌రెడ్డి (కాంగ్రెస్)లను ఓడించి చరిత్ర లిఖిం చారు. ఒకేసారి ప్రస్తుత సీఎం కేసీఆర్‌ను, కాంగ్రెస్ అధికా రంలోకి వస్తే సీఎం అవుతారని భావిస్తున్న రేవంత్‌రెడ్డిలను వెంకటరమణారెడ్డి ఓడించడం విశేషం. అయితే ఆయన ప్రత్యర్థులిద్దరూ రెండుచోట్ల నుంచి పోటీచేయడం గమ నార్హం. కామారెడ్డితో పాటు పోటీచేసిన గజ్వేల్‌లో కేసీఆర్ గెలుపొందారు. కామారెడ్డితో పాటు పోటీచేసిన కొడంగల్ లో రేవంత్‌రెడ్డి విజయం సాధించారు. ఎన్నికల పోలింగ్ ముగిశాక కూడా బీజేపీ రాష్ట్ర నాయకత్వంతో ఆయన మాట్లాడిన సందర్భంగా గెలుపుపై ధీమాను వ్యక్తం చేశారు. భారీ అంచనాల మధ్య కేసీఆర్, రేవంత్‌రెడ్డిలతో పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో చివరకు అదే విశ్వాసం ఆయనను గెలిపించింది. ప్రజల్లో ఆయనకున్న మంచిపేరే వెంకటరమణారెడ్డిని విజయ తీరానికి చేర్చింది.

ప్రజలతో కలిసి ఉద్యమాలు...: వెంకటరమణారెడ్డి 2006 లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడ్వాయి జెడ్పీటీసీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 2008లో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఎన్నికై 2011 వరకు పనిచేశారు. 2018లో బీజేపీలో చేరిన ఆయన, ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కామారెడ్డి నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. అప్పటినుంచి నియోజక వర్గంలో ప్రజలతో కలిసి అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. ప్రజల్లో మంచి పట్టు సాధించడంతో ఈసారి బీజేపీ విడుదల చేసిన తొలి జాబితాలోనే వెంకటరమ ణారెడ్డి పేరు ప్రకటించారు. అయితే సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నారని తెలిసినా వెనక్కు తగ్గలేదు. సీఎం కేసీఆర్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కూడా పోటీకి సిద్ధపడ్డా ఇద్దరినీ ఓడించి తీరతానని శపథం చేశాడు. అన్నట్టే ఇద్దరూ ఆయన చేతిలో ఓడిపోయారు. వెంకటరమణారెడ్డికి 66,652 ఓట్లు రాగా, కేసీఆర్ కు 59,911 ఓట్లు, రేవంత్‌రెడ్డికి 54,916 ఓట్లు వచ్చాయి. కేసీఆర్ మీద 6,741 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అవినీతి రహిత పాలన అందించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.

బర్రెలక్కకు 5,598 ఓట్లు

కొల్లాపూర్‌లో శిరీషకు నాలుగో స్థానం

కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి విజయం

నాగర్‌కర్నూల్: నిరుద్యోగుల తరపున అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచి సంచలనం సృష్టించిన సోషల్‌మీడియా ఫేమ్ బర్రెలక్క అలియాస్ కర్నె శిరీషకు మొత్తం 5,598 ఓట్లు వచ్చాయి. కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన కర్నె శిరీష 5,598 ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచారు. అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన బర్రెలక్కకు రాష్ట్రంలోని నిరుద్యోగులు, యువకులు బాసటగా నిలిచారు. పలువురు ప్రముఖులు మద్దతు ప్రకటించి ఆర్థిక సాయం అందించారు. ఎన్నికల్లో ఓడినా భవిష్యత్తులో నిరుద్యోగుల పక్షాన పోరాటాన్ని కొనసాగిస్తానని శిరీష స్పష్టం చేశారు. తనకు మద్దతు తెలిపి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు 93,609 ఓట్లతో గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి 63,678 ఓట్లతో రెండో స్థానం, బీజేపీ అభ్యర్థి ఎల్లేని సుధాకర్‌రావు 20,389 ఓట్లతో మూడో స్థానంలో ఉండగా, శిరీష నాలుగో స్థానాన్ని దక్కించుకున్నారు. బీఎస్పీ అభ్యర్థి గగనం శేఖరయ్యకు 2,563 ఓట్లు వచ్చాయి.

కమల వికాసం.. విలాపం!

గతంతో పోలిస్తే సీట్లు, ఓట్లు పెరిగినా అంచనాలను చేరుకోలేకపోయిన బీజేపీ.. ఉత్తర తెలంగాణకే పార్టీ పరిమితం.. మిగిలిన చోట్ల కానరాని ప్రభావం

ఓటమిపాలైన ముగ్గురు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి మిశ్రమ ఫలితాలిచ్చాయి. గతంతో పోలిస్తే సీట్లు, ఓట్లు పెరిగినా అధికారంలోకి రావాలన్న కల కలగానే మిగిలింది. 2018 ఎన్నికల్లో 118 సీట్లలో పోటీచేసి కేవలం ఒక సీటు గెలిచి 7 శాతం ఓటింగ్‌కు పరిమితమైన స్థితి నుంచి ఈ ఎన్నికల్లో 8 సీట్లలో గెలిచి 14 శాతం ఓటింగ్ సాధించడం వరకే కమలదళం పరిమితమైంది. పోటీ చేసిన 111 స్థానాలకు గాను కనీసం 35-40 సీట్లలో గట్టి పోటీ ఇచ్చి 18-22 సీట్ల లో గెలుస్తామనే అంచనాలకు ఆమడ దూరంలో నిలిచింది.

ఉత్తర తెలంగాణలో బీజేపీ గాలి..: బీజేపీ పోటీ చేసిన మొత్తం సీట్లలో దాదాపు 32.20 లక్షల ఓట్లు సాధించినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే గెలిచిన 8 సీట్లలో 7 ఉత్తర తెలంగాణ నుంచే రావడం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన 4 ఎంపీ సీట్లలో మూడు ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో ఉండగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లోనూ మళ్లీ ఉత్తర తెలంగాణనే బీజేపీని ఆదుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో 4, నిజామాబాద్‌లో 3 సీట్లలో బీజేపీ విజయదుందుభి మోగించింది. ఆయా నియోజకవర్గాల పరిధిలో బీజేపీ అగ్రనాయకులైన మోదీ, అమిత్ షా, నడ్డా నిర్వహించిన ప్రచారం కూడా పార్టీ అభ్యర్థుల విజయానికి దోహదపడిందని నాయకులు అంచనా వేస్తున్నారు.

నిజంకాని అంచనాలు..: ఉత్తర తెలంగాణలో మెజారిటీ సీట్లతోపాటు గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, వరంగల్, మహబూబ్‌నగర్‌లలో కొన్ని సీట్లు కలిపి మొత్తం 18కిపైగానే గెలుస్తామనే బీజేపీ ముఖ్యనేతల అంచనాలు నిజం కాలేదు. హైదరాబాద్ పరిధిలో కేవలం గోషామహల్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి విజయం సాధించడం మాత్రమే ఆ పార్టీకి కాస్త ఓదార్పు మిగిల్చింది. జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో ఏకంగా 48 సీట్లు గెలిచినా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ఫలితాలేవీ ప్రతిబింబించకపోవడం పార్టీ నేతలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. అలాగే ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు బండి సంజయ్ (కరీంనగర్‌లో), ధర్మపురి అర్వింద్ (కోరుట్లలో), సోయం బాపూరావు (బోథ్‌లో)తోపాటు గతంలో ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్ (హుజూరాబాద్, గజ్వేల్‌ల లో), ఎం. రఘునందన్‌రావు (దుబ్బాకలో) ఓడిపోవడం బీజేపీకి అంతుబట్టడంలేదు.

పనిచేయని బీసీ నినాదం...ఎస్సీ వర్గీకరణ...: బీజేపీ బీసీ నినాదం, అధికారానికి వస్తే బీసీ నేతను సీఎం చేస్తామనే హామీ, ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నిర్ణయం, మేనిఫెస్టో లో రైతులు, యువత, మహిళలు... ఇలా వివిధ వర్గాలను పొందుపరిచిన అంశాలేవీ ఫలితాల బీజేపీకి కలసి రాలేదు.

డీజీపీపై ఈసీ సస్పెన్షన్ వేటు

(మొదటి పేజీ తరువాయి)

పీసీసీ అధ్యక్షుడు, కొడంగల్, కామారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అభినందించారు. వాటి ఫొటోలు, వీడియోలు మీడియాలో రావడంతో కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని నివేదిక కోరింది. ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటల నుంచి 12:45 గంటల మధ్య హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డిని ముగ్గురు అధికారులు కలిసినట్లు సీఈఓ నివేదిక పంపారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన ఈసీ డీజీపీని వెంటనే సస్పెండ్ చేయాలని సీఎస్‌ను ఆదేశించింది. అంజనీకుమార్ తర్వాత అర్హులైన సీనియర్ పోలీస్ అధికారిని డీజీపీగా నియమించాలని పేర్కొంది.

ఆదర్శంగా ఉండాల్సింది పోయి..

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎన్నికల విధుల్లో ఉన్న ఏ అధికారి రాజకీయ పార్టీలకు, నాయకులపట్ల పక్షపాత ధోరణి కలిగి ఉండవద్దని నిబంధనలు ఉన్నా ఎలా ఉల్లంఘించారని తన నో టీసులో డీజీపీ అంజనీకుమార్‌ను ఈసీ ప్రశ్నించింది. డీజీపీగా పోలీస్‌శాఖ మొత్తానికి బాస్‌గా ఇతర సిబ్బందికి ఆదర్శంగా ఉండాల్సిన అధికారే నిబంధనలు ఉల్లంఘిస్తే ఎలా? అని నిలదీసింది. ఎన్నికల్లో 2,290 మంది అభ్యర్థులు, 16 పార్టీలు పోటీలో ఉండగా ఒక పార్టీ స్టార్ క్యాంపెయినర్, ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి ఇంటికి ఎన్నికల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండగానే వెళ్లి శుభాకాంక్షలు చెప్పడాన్ని ఈసీ తప్పుబట్టింది. డీజీపీ మరో ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారులతో వెళ్లి సదరు నాయకుడిని కల వడం వెనుక.. ఆ నాయకుడి నుంచి ఏదో లబ్ధి పొందాలన్న దురుద్దేశం ఉన్నట్లు స్పష్టమవుతోందని పే ర్కొంది. డీజీపీ చర్యలనే క్షేత్రస్థాయిలోని పోలీసులు పాటిస్తూ ఎన్నికల కౌంటింగ్ విధులు వదిలి పార్టీల అభ్యర్థులను కలవడం ప్రారంభిస్తే ఎన్నికల ప్రక్రి య ఊహించనలేనంత వినాశకరంగా మారుతుంద ని ఈసీ ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే డీజీపీని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించడంతోపాటు అదనపు డీజీలు మహేశ్ భగవత్, సంజయ్‌కుమార్ జైన్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

డీజీపీగా రవిగుప్తా నియామకం..

రాష్ట్ర పోలీస్‌శాఖ బాస్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి రవిగుప్తా నియమితులయ్యారు. డీజీపీ అంజనీకుమార్‌పై ఈసీ సస్పెన్షన్ వేటు నేపథ్యంలో ఆయన స్థానంలో డీజీపీగా రవిగుప్తాకు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఏసీబీ డీజీగా కొనసాగుతున్న రవిగుప్తా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్లో డీజీపీగా కొనసాగనున్నారు.

కేసీఆర్ పాలన విరగడైంది

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

కాంగ్రెస్, రేవంత్‌రెడ్డికి అభినందనలు

కరీంనగర్‌టౌన్: సీఎం కేసీఆర్ మూర?పుపాలన విరగడైనందుకు సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, ఎంపీ బండి సంజయ్ అన్నారు. ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరాడితే.. చివరకు కాంగ్రెస్ లాభపడిందన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. ఆదివారం సాయంత్రం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ విషయానికొస్తే.. ప్రతీసారి తనఓట్ల శాతం పెరుగుతోందన్నారు. తమ ఇళ్లను కూల్చిన వారికి, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసిన వారికే ముస్లింలు ఓటేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా హిందూ సమాజం ఆలోచించుకోవాలని సూచించారు. ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడిన తనతోపాటు ఎంతోమంది కార్యకర్తలపై కేసులు పెట్టారని, దాడులు చేశారని, జైలుకు పంపి ప్రజాస్వామ్యా న్ని అపహాస్యం చేశారని విమర్శించారు. కేటీఆర్ అధికారంలో ఉన్నంతకాలం మీడియాకు విలువ ఇవ్వలేదని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి ఎక్కడా లేనిగౌరవం ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. హిందూ ధర్మం కోసం పో రాడిన బండి సంజయ్ విషయంలో ఒకవర్గం ఒక్కటైన తర్వాత కూడా హిందూ సమాజం ఏమనుకుంటోందో వాళ్ల విచక్షణకే వదిలేస్తున్నానని అన్నారు. తాను ఫిర్యాదు చేసేవరకూ 43, 289 పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు లెక్కించనేలేదని, అట్లాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను మధ్యలో ఎలా లెక్కిస్తారని ప్రశ్నించారు.

సికింద్రాబాద్‌లో పద్మారావు హ్యాట్రిక్

సికింద్రాబాద్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా : తీగుళ్ళ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ సంచలన విజయాన్ని సాధించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయ చరిత్రను తిరగ రాస్తూ ఏకంగా 45 వేల ఓట్ల ఆధిక్యతను సొంతం చేసుకొని విజయాన్ని సాధించడంతో పాటు హ్యాట్రిక్ ను పొందగలిగారు. దీంతో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద విలేఖరులతో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు రుణ పడి ఉంటానని సికింద్రాబాద్ నియోజకవర్గంలో నిరంతరం తాను ప్రజలకు

అందుబాటులో నిలిచి తన వంతు సేవలు అందించానని, సితాఫలమండీ లో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమించానని, అందుకే ప్రజలు తనను ఆదరించారని అన్నారు. ప్రచారం సందర్భంగా తన పాదయాత్ర సమయంలోనే ప్రజల నుంచి సానుకూల సంకేతాలు అందాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలు వీచి తమ ప్రభుత్వం వైదొలగడం ఆవేదనకు గురి చేస్తోందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

ఎంఎల్ఏ గా తనకు కల్పించిన అధికారాన్ని బాధ్యతగా నిర్వర్తిస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ విజయాన్ని పురస్కరించుకుని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటూ పద్మారావు గౌడ్ ను కౌంటింగ్ కేంద్రం నుంచి ఆయన నివాసం వరకు ఊరేగింపుతో తీసుకెళ్లారు.

హ్యాట్రిక్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిషోర్ చారి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 03) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె పి వివేకానంద గౌడ్ మూడోసారి 85,576 వేల భారీ మెజారిటీతో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించిన సందర్భంగా 131 డివిజన్ నాయకులు కిషోర్ చారీ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలతో కలిసి బాణ సంచా పేలుస్తూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. కిషోర్ చారి మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వివేకానంద గౌడ్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచినందుకు, ఓటు వేసి గెలిపించిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, యాదగిరి, ఆంజనేయులు, శరత్, స్వామి, మహేష్ యాదవ్, సాయి గౌడ్, కనకయ్య, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఓయూలో పెద్ద ఎత్తున కొనసాగిన సంబరాలు

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించడంతో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థి నాయకులు, నిరుద్యోగులు గుమిగూడి భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. బై బై కేసీఆర్, బై బై విసి అంటూ నినదిస్తూ, ప్రజల తీర్పు చారిత్రాత్మకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి జంగారెడ్డి, ఓరుగంటి కృష్ణ, ఏసు, వంశీ, సతీశ్ యాదగిరి, బాబు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో బండారు లక్ష్మారెడ్డి ఘన విజయం

బండారు లక్ష్మారెడ్డికి 49,428 మెజార్టీ రావడంతో సంబరాలు

ఉప్పల్లో ఎగిరిన గులాబీ జెండా

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డికి ఒక లక్ష 32 వేల 443 ఓట్లు రాగా,తన సమీప అభ్యర్థి మందముల్ల పరమేశ్వర్ రెడ్డి కి 83 వేలవేట్లు వచ్చాయి. బి ఆర్ ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి 50 వేల భారీ మెజారిటీతో ఉప్పల్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సమీప కాంగ్రెస్ పై, బిఆర్ఎస్ అభ్యర్థి ఊహించని మెజారిటీ సొంతం చేసుకున్నారు. సహజంగా లక్ష్మారెడ్డికి సామాజిక వేత్తగా ఉప్పల్ నియోజకవర్గంలో మంచి పేరు ఉండడం, పేదల అభ్యున్నతి పాటుపడే వ్యక్తిగా పేర్కొంటారు. ఆయన బిఆర్ఎస్ లో చేరిన తర్వాత మరింత తన సేవా కార్యక్రమాలు విస్తృతం చేశారు. సమర్థవంతమైన నాయకుడగా కూడా లక్ష్మారెడ్డికి మంచి పేరు ఉంది.అందరినీ కలుపుకుపోయే తత్వం కూడా ఆయన సొంతం. అందుకే సిట్టింగ్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డికి అధిష్టానం టికెట్ ఇవ్వకుండా,బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్ ఈ ఎన్నికలలో లక్ష్మారెడ్డికి టికెట్ ఇచ్చారు. ఎప్పుడైతే లక్ష్మారెడ్డి పేరు ప్రకటించారో అప్పటి నుంచి విస్తృతమైన ప్రచారం నిర్వహించి ప్రజల మన్నలలను పొందారు. అందుకే సుమారు 50 వేల మెజారిటీ సాధించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో లక్ష్మారెడ్డి ఇంత మెజారిటీ సొంతం చేసుకోవడం నియోజకవర్గానికి ఆయన, బి ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా చేసిన సేవలే ఆయనను గెలిపించాయని ప్రజలు అంటున్న మాటలివి.

ఈ విజయం కంటోన్మెంట్ ప్రజలదే : లాస్యనందిత

కంటోన్మెంట్, డిసెంబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో కుట్రలు పారలేదు. దుష్ప్రచారాలు సాగలేదు. విజ్ఞులైన కంటోన్మెంట్ నియోజకవర్గ ఓటర్లు ఆడబిడ్డకే అండగా నిలిచారు. సాయన్న బిడ్డకే పట్టం కట్టారు. బీజేపీ దుష్ప్రచారాలకు మూతోడ్ జవాబిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించారు. ఏకంగా 17,169 ఓట్ల మెజార్టీతో లాస్యనందిత విజయధంకా మోగించారు. కంటోన్మెంట్ లో గులాబీజెండాకు తిరుగులేదని చాటిచెప్పారు. కంటోన్మెంట్ అంటే సాయన్న... సాయన్న అంటే కంటోన్మెంట్ అని ప్రజలు నిరూపించారు. కంటోన్మెంట్ లో సాయన్నే ఒక బ్రాండ్ అని లాస్యనందిత విజయంతో మరోసారి రుజువైంది.

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయకేతనం ఎగరవేసిన అనంతరం.. ఎన్నికల అధికారి నుంచి లాస్యనందిత ధ్రువీకరణ పత్రాన్ని అందు కున్నారు. అనంతరం కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ.. ఈ విజయం కంటోన్మెంట్ ప్రజలకు అంకితమని చెప్పారు. తనకు భారీ విజయాన్ని కట్టబెట్టిన కంటోన్మెంట్ ఓటర్లందరికీ శతకోటి వందనాలు తెలిపారు. అలాగే తన విజయం కోసం అహర్నిశలు క్రుషి చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బోర్డు సభ్యులు, ఉద్యమకారులు, దివంగత ఎమ్మెల్యే సాయన్న గారి అభిమానులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, ఆలయ కమిటీల సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మరీ ముఖ్యంగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ తో పాటు ఎంఎన్ శ్రీనివాస్, కట్టెల శ్రీనివాస్ యాదవ్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తదితర ముఖ్య నాయకులకు లాస్యనందిత క్రుతజ్ఞతలు చెప్పారు.

బీజేపీ నేతల దుష్ప్రచారాల గురించి ప్రస్తావిస్తూ... లాస్యనందిత గద్గగ స్వరంతో మాట్లాడారు. బీజేపీ నేతలు తనను మానసిక క్షోభకు గురిచేశారని... ఆ కుట్రలకు ప్రజలే తగిన సమాధానం చెప్పారని స్పష్టం చేశారు. తన విజయమే అందుకు సమాధానమని తేల్చిచెప్పారు. తన విజయం కోసం అహోరాత్రాలు కష్టపడ్డ నివేదిత గురించి లాస్యనందిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. తన సోదరిని ఆలింగనం చేసుకుని, క్రుతజ్ఞతాభివందనాలు తెలిపారు.

అటు గులాబీశ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి లాస్యనందితకు అభినందనలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం మొదలుకుని నివాసం వరకు దారిపొడవునా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయన్ నివాసంలో పండుగ వాతావరణం కనిపించింది. గులాబీశ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమాన నాయకురాలికి శుభాకాంక్షలు తెలిపి, అభిమానాన్ని చాటుకున్నారు.

కుత్బుల్లాపూర్ మండలంలో సీపీఐ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 03) : శాసనసభ ఫలితాల్లో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ ల అభ్యర్థులు విజయం సాధించడం అభినందనీయమని వారిని గెలిపించిన ప్రజలకు సీపీఐ కృతజ్ఞతలు తెలుపుతూ... జగద్గిరిగుట్ట, గాజులరామరం, రంగారెడ్డి నగర్, షాపూర్ నగర్ డివిజన్లలో జరిగిన విజయోత్సవ సంబరాల్లో పాల్గొని ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ డబ్బు రాజకీయాల్లో కమ్యూనిస్టులు గెలవడం కష్టమని, కానీ నేడు కొత్తగూడెం ప్రజలు కమ్యూనిస్టు పార్టీని 25 వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించడం గొప్ప విషయమని, ఇది రానున్న రోజుల్లో కమ్యూనిస్టులు కూడా గెలుస్తారనే అభిప్రాయన్నీ ప్రజలకు కలిపించారని అన్నారు. కొత్తగూడెం ప్రజలు ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తే, ప్రజలు ఎంతటివారినైనా ఒడిస్తారని కావున కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల తీర్పును గ్రహించి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిచేయాలని లేకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తుతామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షు, కార్యదర్శి స్వామి, శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి రాము, ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్ రావ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, మాజీ కౌన్సిలర్లు చంద్రమ్మ, నర్సయ్య, కోశాధికారి సదానంద, నాయకులు కృష్ణ, సహదేవ్ రెడ్డి, శేఖర్,సాయిలు, చారి, సుంకిరెడ్డి, ప్రభాకర్,సుధాకర్, సామెల్,రవి, యాదగిరి, ఇమమ్, నరేందర్,అరుణ్, నర్సింహ, యాదన్న, మహేందర్, భీమేష్,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డి గెలుపుతో ఎల్బీనగర్ లో సంబురాలు

బాణాసంచా కాల్చి కార్యకర్తల వేడుకలు

ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విజయం సాధించారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన సుధీర్ రెడ్డిని పార్టీ కార్యకర్తలు ఎత్తుకొని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఎమ్మెల్యేగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపొందడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సవం వెల్లివిరిసింది. సుధీరన్న గెలుపు, అభివృద్ధికి మలుపు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కడా చూసినా సుధీర్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు వినిపించాయి.

సికింద్రాబాద్ ఓటర్స్ కృతజ్ఞతతోప్రజల తీర్పు ని స్వాగతీస్తున్న ఆదాం సంతోష్ కుమార్

సికింద్రాబాద్, డిసెంబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి): ఈ ఎన్నికల్లో నాకు మద్దతు గా ఓట్లు వేసిన సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి అదం సంతోష్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. తాను ప్రజలు ఇచ్చిన తీర్పుకు స్వాగతిస్తున్న అని ఓడినా కూడా ప్రజల మధ్య ఉంటూ వారికి తన వంతు సేవాలు అందిస్తా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని, ప్రతి పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా చొరవ తీసుకొంటా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ విజయ వేడుకలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 03) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలతో కలిసి, భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, బానాసంచా పేల్చి సంబరాలను జరిపారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడొద్దన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు, స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

ప్రజల మధ్యే ఉండే నాయకుడికి కుత్బుల్లాపూర్ ప్రజలు పట్టం కట్టారు

: నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 03) : సార్వాత్రిక ఎన్నికల ఫలితాల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే గా కేపీ వివేకానంద్ గౌడ్ గెలవటం, పని తనానికి ప్రజల మద్దతు అని నిరూపించారాని దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతి రోజు ఎమ్మెల్యే వివేకానంద్ ఉదయం 7గంటల నుండి రాత్రి 10గంటల వరకు ప్రజలకు అలుపెరగకుండా సేవ చేసారని, ఆ పనుల ఫలితమే మూడో సారి హ్యాట్రిక్ విజయం సాధించారన్నారు. ఆ సేవలు గుర్తు ఉంచుకున్న కుత్బుల్లాపూర్ ప్రజలు మూడో సారి రాష్ట్రంలోనే 85,576 ఓట్లు భారీ మెజారిటీ తో గెలుపు తిలకం దిద్దారని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటువంటి పని పనిమంత్తుడయినా ఎమ్మెల్యే సారద్యం లో కౌన్సిలర్ గా ప్రజలకు సేవ చేయటం సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే కు ఓటు వేసి గెలిపించిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి, ప్రజా బందువులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక భారీ మెజారిటీ తో గెలిచిన కె పి వివేకానంద గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 03) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక భారీ మెజారిటీ తో గెలిచారు. 2018 ఎన్నికల కంటే ఈ సారి బంపర్ మెజారిటీతో 85 వేల 576 ఓట్ల మెజారిటీతో సమీప ప్రత్యర్థి బీజేపీ నుండి బరిలో ఉన్న కూన శ్రీశైలం గౌడ్ పై విజయం సాధించారు. నియోజకవర్గం లో మొత్తం ఓట్లు 6,99,783 ఓట్లు ఉండగా అసెంబ్లీ ఎన్నికలలో 4,01,667 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద కు 1,87,999 ఓట్లు పోలయ్యి 85,576 ఓట్ల మెజారిటీతో సమీప బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ పై అఖండ మెజారిటీ విజయం సాధించారు. కేపీ వివేకానంద మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ విజయం అందుకోవడం తో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

ప్రజా నాయకుడికి ఘనస్వాగతం

- కట్ట మైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద.
- భారీ ఊరేగింపులు, గజమాలలతో కట్ట మైసమ్మ దేవాలయం నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా వరకు భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కి స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు...



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 03) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని తొమ్మిదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసిన విద్యావంతుడు, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద...

సంక్షేమమే అభివృద్ధిగా ముందుకు సాగుతూ ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ విజయం అందుకున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద కౌంటింగ్ సెంటర్ నుంచి నేరుగా సూరారంలోని కట్ట మైసమ్మ దేవాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని నాయకులు, కార్యకర్తలు భుజాలపై ఎత్తుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రచార వాహనంలో ప్రారంభమైన ర్యాలీ సూరారం, సాయిబాబా నగర్, జీడిమెట్ల, షాపూర్ నగర్ సాగర్ హోటల్ వరకు కొనసాగింది.

సూరారం కాలనీ చౌరస్తాలో...

కట్ట మైసమ్మ దేవాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీకి సూరారం కాలనీ చౌరస్తాకి చేరుకోగా నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలకగా బిఆర్ఎస్ కు చెందిన కార్యకర్త గాల్లో క్రేన్ సహాయంతో వేలాడుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని శాలువాతో సత్కరిస్తూ తన అభిమానాన్ని చాటుకున్నారు.

సాయిబాబా నగర్ చౌరస్తాలో...

సూరారం చౌరస్తా నుంచి సాయిబాబా నగర్ వైపుగా కదిలిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి సాయిబాబా నగర్ చౌరస్తాలో నాయకులు, కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.

జీడిమెట్ల డిపో వద్ద..

ఎంతో ఉత్సాహ భరితంగా ముందుకు సాగుతున్న ర్యాలీ జీడిమెట్ల డిపో వద్దకు చేరుకోగా జై వివేకానంద... జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే కేపీ వివేకానందకి స్వాగతం పలికారు. అనంతరం అఖండ విజయం సాధించిన ఎమ్మెల్యే ని అభిమానులు, కార్యకర్తలు సత్కరించారు.

షాపూర్ నగర్ చౌరస్తాలో...

జీడిమెట్ల డిపో నుంచి ప్రారంభమైన ర్యాలీ షాపూర్ నగర్ చౌరస్తా చేరుకోగా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ.. నా వెంట ఉంటూ అనునిత్యం నా శ్రేయస్సు కోరుతూ నాకు ఇంతటి భారీ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి, ఓటర్లకు, కుత్బుల్లాపూర్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఈ ర్యాలీలో కుత్బుల్లాపూర్ కు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మల్లారెడ్డి విజయంతో బోడుప్పల్ లో బిఆర్ఎస్ సంబరాలు

బోడుప్పల్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే) : అసెంబ్లీ ఫలితాల నేపథ్యంలో మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి విజయం సాధించడంతో బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విజయదుందుభి మోగిస్తూ పార్టీ కార్యకర్తలందరూ ఆనందోత్సవాల నడుమ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బాణాసంచా పేల్చి రంగులు చల్లుకొని అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్యదర్శి మీసాల కృష్ణ, బిఆర్ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజారిటీతో అరేకపూడి గాంధీ

కొండాపూర్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గులాబీ జెండా ఎగురావేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీ . బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీ విజయోత్సవ వేడుకలలో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, యువ జన నాయకులు అఖిల్ పటేల్, ఆదిల్ పటేల్ భారీ ఎత్తున విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ గెలుపు కోసం కష్ట పడిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్తకు, నాయకులకు, యువ నాయకులకు, అభిమానులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్.

పీర్జాదిగూడ లో కాంగ్రెస్ పార్టీ ర్యాలీతో వెల్లివెత్తిన సంబరాలు..!

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాసరెడ్డి

పిర్జాదిగూడ, డిసెంబర్ 03 (వాయిస్ టుడే) : అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కుటుంబ పాలనా నుండి తెలంగాణ రాష్ట్రం ఈరోజు ప్రజల మద్దతుతో విముక్తి చెంది తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సందర్భంగా పిజ్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి బాలాసంచాలతో, డప్పు వాయిద్యాలతో, స్వీట్లు తినిపించుకుంటూ పెద్ద ఎత్తున ర్యాలీతో సంబరాలు నిర్వహించారు, తుంగతుర్తి రవి మాట్లాడుతూ తోటకూర వజ్రేష్ యాదవ్ కి అండగా ఉంటామని రామయ్య రోజులలో మా నాయకుడిని గెలిపించుకుంటామని రాష్ట్రంలో గడీల పాలన పోయినందుకు చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని 6 గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, శ్రీనివాసరెడ్డి, పంగ రాజు, పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఆధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ లో ఓటమి ఎరుగని ఉత్తమ్

హుజూర్ నగర్, డిసెంబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) పునర్విభజనలో భాగంగా 2009లో హుజూర్ నగర్ నియోజకవర్గ నుండి నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేశారు 29,194 ఓట్ల మెజార్టీతో ఉత్తమ్ గెలిచారు. 2014లో కాసోజు శంకరమ్మ పై 23932 ఓట్ల 2018లో శానంపూడి సైదిరెడ్డి పై 7464 ఓట్ల 2023 శానంపూడి సైదిరెడ్డి పై 44,888 ఓట్ల మెజారిటీతోఆదివారం వెలువడిన ఫలితాల్లో ఘనవిజయంఉత్తమ్ కుమార్ రెడ్డిసాధించారు హుజూర్ నగర్ నియోజకవర్గంలో అడుగుపెట్టిన నాటి నుండి నేటి వరకు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓటమి ఎరగలేదు ప్రభుత్వ వ్యతిరేకతపై ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని హుజూర్ నగర్ లో భారీ మెజారిటీతో గెలుస్తానని ఊహించిన విధంగానే విజయాలు ఉత్తమ్ కు సొంతమయ్యాయి.

బోడుప్పల్లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

విజయోత్సవాల్లో పాల్గొన్న మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే) : ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంలో దొరల పాలన నుండి విముక్తి పొంది రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కి ధాన్యవాదాలు తెలిపిన వజ్రేష్ యాదవ్, అవినీతి, నిరంకుశ, దోపిడీ మరియు కుటుంబ పాలన కి చరమగీతం పాడిన తెలంగాణ యువతకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తాం మేడ్చల్, బోడుప్పల్ ప్రజానీకానికి అందుబాటులో ఉంటానని ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు అయ్యే విధంగా బోడుప్పల్ ప్రజానీకానికి కృషి చేస్తానని, అన్నారు. రాపోలు రాములు మాట్లాడుతూ.. స్వల్ప మెజార్టీతో తోటకూర వజ్రేష్ యాదవ్ ఓడిపోవడం బాధగా ఉందని, బోడుప్పల్ ప్రజానీకం మల్లారెడ్డి ఇచ్చిన డబ్బుల కోసం ఆశపడ్డారని, సొంత స్థానికుడైన తోటకూర వజ్రేష్ యాదవ్ ను ఆదరించలేదని ఇకముందైన ఆలోచించాలని వజ్రేష్ యాదవ్ ని మనస్థాపం చెందుద్దని మేమంతా మీకు అండగా ఉన్నామని ఇంకా ఎంపీ ఎలక్షన్స్, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఉన్నాయని నువ్వు గెలిచే వరకు నీ వెంటే ఉంటామని ఆధర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా దానం నాగేందర్ ఘన విజయం

ఆరోసారి విజయంతో రికార్డు సృష్టించిన దానం

ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో దానం నాగేందర్ గెలుపొందారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి విజయ రెడ్డి పై 22వేల పైచిలుకు ఓట్లతొ మెజార్టీతో దానం నాగేందర్ విజయం సాధించడం జరిగింది. మొత్తం పోలైన ఓట్లలో దానం నాగేందర్ కు 67,165 కోట్లు రాగా ఓట్లు రాగా విజయ రెడ్డికి 45,061 ఓట్లు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డికి 37931 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. నోటాకు 1188 ఓట్లు రావడం విశేషం. ఈ విజయంతో మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యేగా దానం నాగేందర్ విజయం సాధించి రికార్డు సృష్టించారు.2018లో బిఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం, 2023 ఎన్నికల్లో అదే ఎన్నికల్లో, అదే పార్టీ నుంచి మళ్లీ పోటీ చేసి విజయం సాధించి వరుసగా రెండోసారి గెలుపొందటం విశేషం. గతంలో ఖైరతాబాద్ నుంచి ఒకసారి గెలిచిన అభ్యర్థి మళ్లీ గెలవరన్న అపవాదును తొలగించారు. రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ, ఖైరతాబాద్ లో మాత్రం ఆ గాలిని తట్టుకొని భారీ మెజార్టీతో గెలుపొందారు. సమైక్య రాష్ట్రంలో గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అనంతరం తొలిసారిగా ఏర్పడిన ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి నుంచి పోటీ చేసి, ఎమ్మెల్యేగా దానం గెలుపొంది మంత్రిగా కూడా పనిచేశారు. ఇదిలా ఉండగా అంతకుముందు ఖైరతాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చేతుల మీదుగా మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్లు, కార్యకర్తలతో కలిసి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వనం సంగీత యాదవ్ వెల్దండ వెంకటేష్, ఫిల్మ్ నగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు, వనం శ్రీనివాస్ యాదవ్, సురుశెట్టి యతిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీ ఇదిలా ఉండగా ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన దానం నాగేందర్ అభిమానులు బి.ఆర్.ఎస్ కార్యకర్తలు యూసుఫ్ గూడా లోని స్టేడియం లో కౌంటింగ్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు డి.ఎస్.ఆర్.ఎస్ వీఆర్ఏ ఆటో నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీలో నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. యూసుఫ్ గూడా స్టేడియం నుంచి మొదలైన ఈ ర్యాలీ జూబ్లీహిల్స్ చెక్ పోస్టు మీదుగా ఫిల్మ్ నగర్ చౌరస్తా వరకు సాగింది. ఈ ర్యాలీలో వందలాది కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలతో హోరెత్తించి, నృత్యాలు చేశారు.

ఉత్కంఠగా జరిగిన కామారెడ్డి పోలింగ్

- కేసీఆర్ ను బిజెపి అభ్యర్థి రమణ రెడ్డి ఓడించడం....
- కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రమణారెడ్డి చేతిలో ఓటమి...
- తెలంగాణ యావత్ చరిత్రలో రమణారెడ్డి నిలిచిపోయారు...

కామారెడ్డి బ్యూరో డిసెంబర్ 3 వాయిస్ టుడే : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సైతం జరగని ఘటన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఘటన జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణకు ఒక పైసా ను ఇవ్వను అంటూ అసెంబ్లీలో ప్రసంగించినప్పుడు, ఇటెల రాజేందర్, హరీష్ రావు లు ఆయనకు సమాధానం ఇచ్చారు. అలాంటి పార్టీ వెనుక పడడంతో టిఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో నెలకొంది. టిఆర్ఎస్ నుండి, బియర్స్ గా మారడంతో 39 స్థానాలు దక్కాయ్, స్వయం కృపారాధం తో టిఆర్ఎస్ పార్టీ ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ పార్టీ అతిగా గుర్తింపు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు టిఆర్ఎస్ కంటే ముందు ఉంటాయని ప్రచారం చేస్తూ తెలంగాణలో 64 సీట్లు గెలుచుకుంది, తెలంగాణ బిజెపి పార్టీ బసి ని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటిస్తామన్నప్పటికీ ప్రజలు కేవలం 8 సీట్లకే ఆ పార్టీని ఫరుతం చేశారు. ఎం ఐ ఎం పార్టీ టిఆర్ఎస్ కు ప్రచారం చేసినప్పటికీ కేవలం ఏడిసిట్లతో సర్దిపెట్టుకుంది. స్వతంత్ర అభ్యర్థులు ఒక్క స్థానంతో సరిపెట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం చేపట్టిన కౌంటింగ్ కేంద్రంలో ఉత్కంఠ నెలకొంది. ఉద్దండులు కెసిఆర్, రేవంత్ రెడ్డి, వారికి తగ్గట్టుగా బిజెపి అభ్యర్థి రమణారెడ్డి పోటీనిస్తూ నువ్వా నేనా అంటూ సవాల్ విసిరారు. చివరికి కామారెడ్డిలో బిజెపి అభ్యర్థి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా చైర్ పర్సన్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి కెసిఆర్, రేవంత్ రెడ్డి ని వెనక్కి తోసి 7000 మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించారు. మాస్టర్ ప్లాన్, మున్సిపల్ లో జరిగిన అవకతవకలు, వెంచర్లలో జరిగిన అక్రమాలు, మహిళలకు పావుల వడ్డీ రుణాలు తిరిగి ఇప్పించడం ఆయనకు విజయాన్ని సాధించి పెట్టింది. మాస్టర్ ప్లాన్ లో మార్పులు చెరువు చేయాలని ఆయన కోరినప్పటికీ పట్టించుకోని బిఆర్ఎస్ టిఆర్ఎస్ పార్టీ రైతులను ఇబ్బందులకు గురి చేసిందని ఆయన చేసిన పోరాటం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు లభించింది. మాస్టర్ ప్లాన్ లో తన భూమి పోతుందని మున్నూరు కాపు కు చెందిన అడ్లూరు ఎల్లారెడ్డి రైతు ఆత్మహత్య చేసుకోవడంతో అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ రాష్ట్ర అధ్యక్షులు మృతుని కుటుంబాన్ని పరామర్శించడానికి రావడం పోలీసులు అడ్డుకోవడం తో ఉద్రుత వాతావరణంలోనెల ఉంది. దీంతో కలెక్టరేట్ వద్ద గందరగోళం నెలకొనడంపై కాటిపల్లి వెంకటరమణ రెడ్డి నిరసన వ్యక్తం చేస్తూ ఒకరోజు దీక్ష చేశారు. ఆయన అన్యాలను, అక్రమాలను, ఎండ కడుతూ, చేసిన పోరాటం, ఆయన విజయానికి కారణమైంది, ముఖ్యమంత్రి కేసీఆర్, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లను ఓడించి విజయాలను చేరుకున్న ఘనత ఆయనకు దక్కింది. లోకల్ నాన్ లోకల్, అంటూ కామారెడ్డి నియోజకవర్గంలోని 98 గ్రామాలలో ఆయన ప్రసంగించిన మాట తీరు ప్రజలలోకి గట్టిగా నాటుకు పోయింది.

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాకిట సునీత లక్ష్మారెడ్డి విజయం

మెదక్ డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి : నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి విజయం సాధించారు.నర్సాపూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు శాలువాలతో సన్మానించి, టపాసులు కాల్చుతూ, ఘనంగా సంబరాలు జరుపుకుంటున్నారు ... చివరి 22వ రౌండ్ లో ఆధిక్యం రాగా.. 9167 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు పార్టీ శ్రేణులు కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకుంటున్నారు.

హుస్నాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా

చిగురుమామిడి మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ఆధిక్యం

చిగురుమామిడి (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలలో భాగంగా 119 నియోజకవర్గలలో హుస్నాబాద్ నియోజకవర్గం ఓటర్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు 1,00,955 ఓటర్లు ఓటు వేయడం జరిగింది. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్ కు 81,611 మంది ఓటర్లు ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ 19,355 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు.

చిగురుమామిడిలో గ్రామాల వారీగా కాంగ్రెస్ కు బిఆర్ఎస్ పైన మెజార్టీ ఓట్ల వివరాలు: రామంచలో 225, ముల్కనూర్ 140, రేకొండ 595, పెద్దమ్మపల్లి 321, చిగురుమామిడి 631, లంబాడి పల్లి 76, సీతారాంపూర్ 209, ముదిమాణిక్యం 26, ఇందుర్తి 477, గాగిరెడ్డిపల్లి 201, ఓగులాపూర్ 142, సుందరగిరి 402, బొమ్మలపల్లి 40, ఉల్లంపల్లి 96, కొండాపూర్ 183, నవాబుపేట 441, మొత్తంగా చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో కలుపుకొని 4,215 ఓట్ల మెజారిటీతో పొన్నం ప్రభాకర్ ను చిగురుమామిడి మండల ఓటర్లు ముందంజలో ఉంచడం జరిగింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా పొన్నం మాట్లాడుతూ దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనను ప్రజలు చూశారని, ఒక పర్యాయం కాంగ్రెస్ పార్టీకి

అధికారం ఇస్తే మార్పు తీసుకువస్తామని, ఈ మార్పుతో ప్రజలు గెలుస్తారని పొన్నం ప్రభాకర్ ప్రతి సారి అనడం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరుపై విమర్శించడం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా ప్రజలకు అందిస్తామని ప్రతి సమావేశంలో, రోడ్ షో లో హామీ ఇవ్వడం గత 60 సంవత్సరాల ప్రజల ఆకాంక్షలను నిలబెట్టుట గురించి మీ బిడ్డ ఏ రకంగా తెలంగాణ కోసం పోరాటం చేశాడో మీ అందరికీ తెలుసు ఎక్కడికెళ్లినా తెలంగాణ పోరాటంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యునిగా ఎక్కడికి వెళ్లిన తల ఎత్తుకునే విధంగా ఉన్నాను తప్పితే తలదించేటట్లు ఉండలేదని గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ యొక్క పథకాలను ఎండగడుతూ కాంగ్రెస్ హయాంలో చేసిన మంచి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, 2023 కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారా చిగురుమామిడి మండల ప్రజలు మార్పును కోరుకున్నట్లుగా అర్థమవుతుంది. చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వెళ్లడం ఇంకా మండల ముఖ్య నాయకులు కాంగ్రెస్ లోకి చేరికలు చేయడం వల్ల కూడా పొన్నం విజయానికి తోడైంది. మరీ ముఖ్యంగా చిగురుమామిడి మండలంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి కాంగ్రెస్ తో పొత్తులో ఉండడం వల్ల కూడా సిపిఐ ఓట్లు కూడా కాంగ్రెస్ అభ్యర్థి పొన్నంకు వేయడం, ఇలా అన్ని రకాలుగా ప్రజలు మార్పును కోరుకుంటూ నాయకుల తోడుతో పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుండి భారీ మెజారిటీ తో గెలుపొందారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం

బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు: బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్

చిగురుమామిడి (వాయిస్ టుడే): ఎన్నికల్లో తనపై నమ్మకంతో విశ్వాసంతో ఓటు వేసిన ప్రజలకు, అలాగే తనకోసం ఎన్నికల్లో పనిచేసిన కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు రుణపడి ఉంటానని హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని తెలిపారు. గడచిన పదేళ్లలో హుస్నాబాద్ శాసనసభ్యునిగా తనను ప్రజలు ఎంతో ఆదరించారని గుర్తుచేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో మంత్రుల సహకారంతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందవద్దని, అధైర్య పడవద్దని కోరారు. తనతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శ్రేణులు ఇకముందు కూడా ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తనకోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో శక్తివంచన లేకుండా కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సతీష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకున్నట్టు ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థం అవుతుందని అన్నారు. తనకు సహకరించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణాలను కూడా కార్యకర్తలతో త్వరలో సమీక్షిస్తామని తెలిపారు.

పొన్నం ప్రభాకర్ కు అభినందనలు తెలిపిన సతీష్ కుమార్

అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ స్థానం నుండి పోటీ చేసి గెలుపొందిన తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు బి అర్ ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు, అలాగే హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని, స్థానికంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రాబోయే ఐదేళ్లలో నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం

హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

వాయిస్ టుడే – జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.... నాయకులు, కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అదైర్య పడొద్దు.అన్నివేళలా అందుబాటులో ఉంటూ, అండగా ఉంటా.నిరంతరం పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ప్రేమతో ఓటేసి ఆశీర్వదించిన మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్. హుజురాబాద్ నియోజకవర్గానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిర్విరామంగా పార్టీ కోసం పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించిన ఓటర్ మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ తెలిపారు. ఆదివారం ఎన్నికల ఫలితాల అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక సాధారణ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన తనకు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇవ్వగా ఓట్లు వేసి ఆశీర్వదించిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు పాటుపడిన కార్యకర్తలకు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అధైర్య పడవద్దని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి గడపకు అందజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

రామగుండం కు 'భాషా' రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ గెలుపు...!

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్ 3 (వాయిస్ టుడే) గోదావరిఖని. రామగుండంలో జరిగిన ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే గా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో చరిత్ర తిరగ రాసిన మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సెంటినరీ కాలనీ టౌన్:– గత కొన్ని రోజులుగా రామగుండం నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటర్లను ఎన్నో రకాలుగా ప్రలోభాలకు గురిచేసిన రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై అనేక నిందలు మోపిన,ఎన్ని రకాలుగా బురద చల్లే ప్రయత్నం చేసిన,నిరాధారాల రూపంలో ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు గోదావరిఖని ప్రాంత ప్రజలు పారిశ్రామిక ప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతున్న తీరును దృష్టిలో ఉంచుకొని ఇటు నియోజకవర్గంలో బి.ఆర్ ఎస్.నమ్మిన ప్రజలనే మోసం చేసిన తీరును అన్ని దృష్టిలో పెట్టుకొని గత 30 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా మారి అనునిత్యం ప్రజా పోరాటం చేస్తూ తన వంతు బాధ్యతగా మీ కోసం నేనున్నా మీకు సేవ చేసే అవకాశం కల్పించండి నా శాశక్తులు ఒడ్డైన నా నియోజకవర్గం ప్రజల కోసం అనునిత్యం సేవ చేసుకుంటా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో పయణించడానికి పారిశ్రామిక ప్రాంతంలో నిరుద్యోగులకు అండగా ఉంటా అని అనునిత్యం జన సంచారంలో సేవకునిగా పనిచేస్తున్న మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ రామగుండం రాజకీయ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మును పెన్నడూ లేని విధంగా అత్యంత భారీ మెజారిటీతో 56 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం ఎమ్మెల్యేగా మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజాదరణ చూరగొని ప్రభంజనం సృష్టించినారు.

పాడి కౌశిక్ రెడ్డి బన్ గయ హుజూరాబాద్ కా బాద్ షా

వాయిస్ టుడే – జమ్మికుంట: ఈటలకి కంచుకోట అయిన హుజూరాబాద్ నియోజక వర్గం లో బి ఆర్ ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఈటల పై 17 వేయిల మెజారిటీ తో గెలుపొందారు. ఈటల కు 62845 ఓట్లు పోలు కాగా, కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ కి 52461 ఓట్లు పొలు అయ్యాయి. విజయం సాధించిన బి ఆర్ ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి కి 80003 ఓట్లు పోల్ అయి అత్యధిక మెజారిటీ తో గెలుపొందారు. నా శ్రమ, ప్రజల ఆదరణ ఉండడం వలన నేను గెలిచాను అని, రాత్రింబవళ్ళు ప్రజల సేవకే ఉంటాను అని ఆయన మాట్లాడారు. తన గెలుపును హుజూరాబాద్ నియోజక వర్గ ప్రజలకు, అలాగే బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కే సి ఆర్ కు అంకితం చేస్తున్న అని పేర్కొన్నారు. ప్రజలకు, నా తో ఉండి నా విజయానికి సహకరించిన ప్రతీ నాయకునికి పేరు పేరున ధన్వాదాలు తెలిపుతన్న అన్నారు. ఈటెల రాజేందర్ ఎన్నికల కౌంటింగ్ దగ్గర కౌశిక్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్, వేములవాడ ఎమ్మెల్యేగా ఆది

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 03: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ విజయం సాధించారు. సమీప భారాస అభ్యర్థి చలిమెడ లక్ష్మినరసింహ రావుపై 14,581 ఓట్ల మెజారిటీతో ఆది శ్రీనివాస్ గెలుపొందారు.ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అనంతరం కౌంటింగ్ పరిశీలకులు ఉదయన్ సిన్హా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యా నాయక్ ల సమక్షంలో రిటర్నింగ్ అధికారి మధు సూదన్ గెలుపు పత్రాన్ని ఆది శ్రీనివాస్ కు అందజేశారు. అలాగే సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే గా భారాస పార్టీ అభ్యర్థి కే టి రామారావు విజయం సాధించారు.సమీప కాంగ్రెస్ అభ్యర్థి కే కే మహేందర్ రెడ్డి పై 29,687 ఓట్ల మెజారిటీతో కే టి రామారావు గెలుపొందారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన అనంతరం ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సొన్ కర్ సమక్షంలో రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్ గెలుపు పత్రాన్ని గెలుపొందిన కే టి రామారావు ప్రతినిధులకు అందజేశారు.

పొన్నం గెలుపు అన్ని వర్గాలకు సంతృప్తి

ప్రింట్ మీడియా ప్రతినిధి హరికుమార్

భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 4: హుస్నాబాద్ నియోజవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపుతో అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్తుందని భీమదేవరపల్లి మండల జర్నలిస్టుల తరపు ప్రింట్ మీడియా ప్రతినిధి మాట్ల హరికుమార్ అన్నారు.హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా 19664 మెజార్టీతో గెలుపొందిన పొన్నం ప్రభాకర్ కు ఆదివారం భీమదేవరపల్లి జర్నలిస్టుల తరుపున ప్రింట్ మీడియా ప్రతినిధి మాట్ల హరి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ములుకనూరులో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు పొన్నంపై నమ్మకంతో ఎమ్మెల్యే గా ఎన్నుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత పొన్నం గెలుపుతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మీడియాపై అణిచివేత ధోరణితో వ్యవహరించిందని, నూతనంగా అధికారం చేపట్టబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను రక్షించాలన్నారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం పొన్నం కృషిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.

ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 3: తెలంగాణలో హస్తం పార్టీ అధిక అసెంబ్లీ సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో టపాకాయలు పేలుస్తూ, స్వీట్లు పంపిణీ చేసుకుని డీజే పాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తల కృషి మరువలేనిదని. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, అలాగే రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజేపి అభ్యర్థిఏలేటి మహేశ్వర్ రెడ్డి గెలుపుతో విజయోత్సవ ర్యాలీ

సోన్ : వాయిస్ టుడే మండల రిపోర్టర్ డిసెంబర్ 3: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆదివారం రోజున నిర్మల్ నియోజవర్గం బిజెపి అభ్యర్థి ఏలేటి మహేశ్వర్ రెడ్డి 50703 భారీ మెజార్టీ ఓట్లతో ప్రత్యార్థులపై గెలుపొందారు. నిర్మల్ నియోజకవర్గంలోని కడ్తాల్ గ్రామంలో ప్రతి వాడవాడలో బిజెపి నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంచుకొని ఆనందోత్సవంలో బాణ సంచలు పేల్చుతూ నృత్యాలు కూడా చేశారు. ర్యాలీగా బయలుదేరి తన విజయానికి కృషి చేసిన నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు, ధన్యవాదాలు తెలిపిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మేకల అశోక్ ,తలకొక్కుల సత్యం, కందురి దినేష్, గుర్రం నారాయణ, బషెట్టి సాగర్,శ్యామల సాయిరాం,పొలపెల్లి నవీన్, కందూరి నడ్పి నర్సయ్య,రాచ మనోహర్,పస్పుల అశోక్,పుట్టి హరీశ్,సుధీర్, పల్లికొండ అశోక్,మేకల తరుణ్ చింతల ప్రశాంత్,బొద గంగారెడ్డి,గొల్లసాయి సాయిరాం,నల్ల సాయితేజ, నివాస్, బొజ్జ హరీష్,మద్దెల గంగాధర్,బర్మా గంగన్న,గుర్రం రాము,నవదీప్, పాల్గొన్నారు

సిరిసిల్ల జిల్లాలో ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ

– ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్,ఎస్పి

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 3: రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆదివారం కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల కు సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వేదికగా నిర్వహించారు.కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. జిల్లా కలెక్టర్ ఎప్పటికపుడు ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ను పర్యవేక్షించగా , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పకడ్బందీ కార్యచరణతో కలెక్టర్,ఎస్పి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి అవాంచనీయ ఘటనలు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చూశారు.

పాలకుర్తిలో ఎర్రబెల్లిపై భారీ మెజార్టీతో విజయం సాధించిన యశస్విని రెడ్డి

తొర్రూర్, డిసెంబర్03(వాయిస్ టుడే): పాలకుర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పై కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి 47,547 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఇందులో టిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మొత్తం

77867 –ఈ వి యం ద్వారా
419 –పోస్టల్ బ్యాలెట్ ద్వారా
78286 మొత్తం ఓట్లు లభించాయి.

కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి కి మొత్తం

124234– ఈ వీ యం ద్వారా
1180. –పోస్టల్ బ్యాలెట్ ద్వారా
125414– మొత్తం ఓట్లు లభించాయి.

బిజెపి అభ్యర్థి లేక రామ్మోహన్ రెడ్డి కి

2920– ఈ వీ యం ద్వారా
43–. పోస్టల్ బ్యాలెట్ ద్వారా
2963–. మొత్తం ఓట్లు లభించాయి

పాలకుర్తిలో ఓటమిపై స్పందించిన దయాకర్ రావు

జనగామ జిల్లా, పాలకుర్తి, డిసెంబర్ 03(వాయిస్ టుడే): సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, గెలుపు, ఓటములు సహజమని,ప్రజా అవసరాలు తీర్చి,ప్రజల గుండెల్లో నిలవడం ముఖ్యమని,ప్రత్యేకంగా తనను మూడుసార్లు గెలిపించిన పాలకుర్తి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి,తన కోసం పనిచేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు,శ్రేయోభిలాషులకు, బంధువులకు,అభిమానులకు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి 14వ వర్ధంతి

పాలకుర్తి డిసెంబర్ 3(వాయిస్ టుడే): పాలకుర్తి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు కాసోజు శ్రీకాంతచారి 14 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణలో బీసీలకు బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందనే ఆశాభావంతో ఆత్మాహుతి చేసుకున్న శ్రీకాంత్ ఆచారి ఆత్మ శోభిస్తుందని మా విశ్వబ్రాహ్మణుల కుటుంబాలకు ఎటువంటి లబ్ధి ఇంతవరకు ఈ ప్రభుత్వంలో జరగలేదని ఇప్పుడు గెలిచిన ప్రభుత్వమైనా మా విశ్వబ్రాహ్మణుల కుటుంబాలను గుర్తించి సంక్షేమ ఫలాలను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చౌరస్తాలో శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ కోరారు . ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కాసోజు సమ్మయ్య చారి, మండల సహాయ కార్యదర్శి కడార్ల భానుచందర్, పట్టణ అధ్యక్షుడు గాంధారి సంపత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

34, వ డివిజన్ లో కాంగ్రెస్ గెలుపుపై సంబురాలు

వరంగల్ 3 డిసెంబర్(వాయిస్ టుడే) జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుపై ఆ పార్టీ శ్రేణులు ఆదివారం నాడు సంబురాలు జరుపుకున్నారు ముఖ్యంగా వరంగల్ జిల్లాలో 12 సీట్లకు 10 స్థానాల్లో హస్తం తన సత్తాను చాటింది. తూర్పులో కొండా సురేఖ 15 వేలకు పై చిలుకు మెజార్టీతో విజయం సాధించడంపై గ్రేటర్ వరంగల్ 34వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శామంతుల ఉష శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శివనగర్ లో పార్టీ శ్రేణులతో కలిసి స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. కొండ సురేఖ గెలుపు కోసం డివిజన్ ప్రతి కార్యకర్త డివిజన్ లో గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం అలుపెరుగనిపోరాటం చేశారాని అధికార పార్టీ వాళ్ళు ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన తట్టుకొని సురేఖ ను గెలిపించు కొన్న మని ఎన్నికల్లో మాజీ మంత్రి కొండా సురేఖకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ డిసెంబర్ 3(వాయిస్ టు డే ప్రతినిధి) వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి.

కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషం

కాంగ్రెస్, రేవంత్ రెడ్డిలకు అభినందనలు

ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లకే ముస్లింలు ఓట్లేస్తారా

హిందూ సమాజమంతా ఆలోచించాలి

నన్ను ఓడగొట్టేదాకా మా పార్టీ వాళ్లే వెంటపడ్డారు

ఓడినా, గెలిచినా బండి సంజయ్ ప్రజల్లోనే ఉంటారు

బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే నా లక్ష్యం

కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ నా హ్యాట్సాఫ్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరాడితే.. చివరకు కాంగ్రెస్ లాభపడిందన్నారు. ఈ సందర్భంతా బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కరీంనగర్ విషయానికొస్తే.. ప్రతిసారి తన ఓట్ల శాతం పెరుగుతోందన్నారు. తనను ఓడించాలనే లక్ష్యంతో ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లకు, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసినోళ్ల పక్షానే ముస్లింలు ఓటేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా హిందూ సమాజమంతా ఆలోచించుకోవాలని సూచించారు. ఈరోజు సాయంత్రం ఫలితాలు వెలువడిన అనంతరం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంవల్ల గోస పడుతున్న ప్రజలను చైతన్యం చేసేందుకు పోరాడింది బీజేపీ. లాభపడింది కాంగ్రెస్.

ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడినం. నాతోపాటు ఎంతోమంది కార్యకర్తలపై కేసులు పెట్టారు. దాడులు చేశారు. జైలుకు పంపారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు దురదృష్టవశాత్తు ప్రజలు మమ్ముల్ని ఆదరించలేదు. అయినప్పటికీ కేసీఆర్ మూర్ఖత్వపు పాలన పీడ విరగడైనందుకు మాకు చాలా సంతోషంగా ఉంది.

కేటీఆర్ అధికారంలో ఉన్నన్నాళ్లు మీడియాకు విలువ ఇవ్వలేదు.. అహంకారంతో విర్రవీగిండు.. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి ఎక్కడ లేని గౌరవం ఇస్తుండు కరీంనగర్ విషయానికొచ్చే సరికి ప్రతిసారి నా మెజారిటీ పెరుగుతూ వస్తోంది. 2014తో పోలిస్తే దురదృష్టవశాత్తు ముస్లింలంతా ఒక్కటయ్యారు. ఎంఐఎంను చూస్తే ధూ అన్పిస్తోంది. మీ భూములు కబ్జా చేసినోడికి, మీ తురకోళ్ల ఇండ్లు కూల్చినోడికి ఓటేస్తారా? బండి సంజయ్ ను ఓడగొట్టడమే మీ లక్ష్యమా? మీ నిజాయితీ ఏందో ఆలోచించాలి. వక్ఫ్ బోర్డు భూములను చెరబట్టినోళ్లను, ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లను గెలిపించారంటే ఆలోచించాలి.

అదే సమయంలో హిందూ ధర్మం కోసం పోరాడిన బండి సంజయ్ విషయంలో ఒక వర్గం అంతా ఒక్కటైన తరువాత కూడా హిందూ సమాజం ఏమనుకుంటోంది? వాళ్లకే వదిలేస్తున్నా..నేను ఫిర్యాదు చేసే వరకు 43, 289 పోలింగ్ బూత్ లలో ఓట్లు లెక్కించనేలేదు. అట్లాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఫస్ట్ అయినా చేయాలి.. లేదా? చివర్లో అయినా చెప్పాలి. కానీ విచిత్రంగా మధ్యలో ఎట్లా లెక్కిస్తారు బండి సంజయ్ గెలుపోటముల ఆధారంగా పనిచేయడు.. గెలిచినా, ఓడినా పనిచేస్తా%్%్% నా లక్ష్యం బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, మెజారిటీ సీట్లు సాధించిన రేవంత్ రెడ్డికి నా అభినందనలు%్%్% కేసీఆర్ కు నేను, రేవంత్ రెడ్డి మాత్రమే టార్గెట్. మా ఇద్దరిని ఎట్లా ఇబ్బంది పెట్టారో తెలుసు.. ఏదైమైనా విజయం సాధించిన కాంగ్రెస్ కు నా శుభాకాంక్షలు.

నా కోసం, బీజేపీ కోసం నిద్రాహారాలు మాని రాత్రింబవళ్లు కష్టపడి పని చేసిన కార్యకర్తలందరికీ నా శుభాకాంక్షలు. బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున డబ్బు ఆఫర్ చేసినా పార్టీని వీడలేదు%్%్% బీఆర్ఎస్ అభ్యర్థి రూ. 200 కోట్లు ఖర్చు చేసిండు%్%్% పైగా నేను డబ్బులు పంచుతున్నానని అభాండాలు వేశారు.. డబ్బు, అధికారం, అంగబలంతో గెలిచారు. నేను ధర్మం కోసం పనిచేసే ధర్మ రక్షకుడిని. నన్ను ఓడగొట్టేదాకా వెంటబడ్డరు. ఓడగట్టారు. అయినా బండి సంజయ్ కు పోయేదేముంది? గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటా.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటలికేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషం కాంగ్రెస్, రేవంత్ రెడ్డిలకు అభినందనలు ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లకే ముస్లింలు ఓట్లేస్తారా? హిందూ సమాజమంతా ఆలోచించాలి

నన్ను ఓడగొట్టేదాకా మా పార్టీ వాళ్లే వెంటపడ్డారు ఓడినా, గెలిచినా బండి సంజయ్ ప్రజల్లోనే ఉంటారు బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే నా లక్ష్య కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ నా హ్యాట్సాఫ్

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరాడితే చివరకు కాంగ్రెస్ లాభపడిందన్నారు. ఈ సందర్భంతా బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. కరీంనగర్ విషయానికొస్తే ప్రతిసారి తన ఓట్ల శాతం పెరుగుతోందన్నారు. తనను ఓడించాలనే లక్ష్యంతో ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లకు, వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసినోళ్ల పక్షానే ముస్లింలు ఓటేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇకనైనా హిందూ సమాజమంతా ఆలోచించుకోవాలని సూచించారు. ఈరోజు సాయంత్రం ఫలితాలు వెలువడిన అనంతరం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు ముఖ్యాంశాలు..

బీఆర్ఎస్ ప్రభుత్వంవల్ల గోస పడుతున్న ప్రజలను చైతన్యం చేసేందుకు పోరాడింది బీజేపీ. లాభపడింది కాంగ్రెస్. ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ ప్రభుత్వంపై పోరాడినం. నాతోపాటు ఎంతోమంది కార్యకర్తలపై కేసులు పెట్టారు. దాడులు చేశారు. జైలుకు పంపారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. దురదృష్టవశాత్తు ప్రజలు మమ్ముల్ని ఆదరించలేదు. అయినప్పటికీ కేసీఆర్ మూర్ఖత్వపు పాలన పీడ విరగడైనందుకు మాకు చాలా సంతోషంగా ఉంది.కేటీఆర్ అధికారంలో ఉన్నన్నాళ్లు మీడియాకు విలువ ఇవ్వలేదు. అహంకారంతో విర్రవీగిండు.. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి ఎక్కడ లేని గౌరవం ఇస్తుండు. కరీంనగర్ విషయానికొచ్చే సరికి ప్రతిసారి నా మెజారిటీ పెరుగుతూ వస్తోంది. 2014తో పోలిస్తే దురదృష్టవశాత్తు ముస్లింలంతా ఒక్కటయ్యారు. ఎంఐఎంను చూస్తే ధూ అన్పిస్తోంది. మీ భూములు కబ్జా చేసినోడికి, మీ తురకోళ్ల ఇండ్లు కూల్చినోడికి ఓటేస్తారా? బండి సంజయ్ ను ఓడగొట్టడమే మీ లక్ష్యమా? మీ నిజాయితీ ఏందో ఆలోచించాలి. వక్ఫ్ బోర్డు భూములను చెరబట్టినోళ్లను, ముస్లిం ఇండ్లను కూల్చినోళ్లను గెలిపించారంటే ఆలోచించాలి.

అదే సమయంలో హిందూ ధర్మం కోసం పోరాడిన బండి సంజయ్ విషయంలో ఒక వర్గం అంతా ఒక్కటైన తరువాత కూడా హిందూ సమాజం ఏమనుకుంటోంది? వాళ్లకే వదిలేస్తున్నా..నేను ఫిర్యాదు చేసే వరకు 43, 289 పోలింగ్ బూత్ లలో ఓట్లు లెక్కించనేలేదు. అట్లాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఫస్ట్ అయినా చేయాలి.. లేదా? చివర్లో అయినా చెప్పాలి. కానీ విచిత్రంగా మధ్యలో ఎట్లా లెక్కిస్తారు బండి సంజయ్ గెలుపోటముల ఆధారంగా పనిచేయడు.. గెలిచినా, ఓడినా పనిచేస్తా. నా లక్ష్యం బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి, మెజారిటీ సీట్లు సాధించిన రేవంత్ రెడ్డికి నా అభినందనలు. కేసీఆర్ కు నేను, రేవంత్ రెడ్డి మాత్రమే టార్గెట్. మా ఇద్దరిని ఎట్లా ఇబ్బంది పెట్టారో తెలుసు.. ఏదైమైనా విజయం సాధించిన కాంగ్రెస్ కు నా శుభాకాంక్షలు.

నా కోసం, బీజేపీ కోసం నిద్రాహారాలు మాని రాత్రింబవళ్లు కష్టపడి పని చేసిన కార్యకర్తలందరికీ నా శుభాకాంక్షలు. బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున డబ్బు ఆఫర్ చేసినా పార్టీని వీడలేదు. బీఆర్ఎస్ అభ్యర్థి రూ. 200 కోట్లు ఖర్చు చేసిండు. పైగా నేను డబ్బులు పంచుతున్నానని అభాండాలు వేశారు.. డబ్బు, అధికారం, అంగబలంతో గెలిచారు. నేను ధర్మం కోసం పనిచేసే ధర్మ రక్షకుడిని. నన్ను ఓడగొట్టేదాకా వెంటబడ్డరు. ఓడగట్టారు%్%్% అయినా బండి సంజయ్ కు పోయేదేముంది. గెలిచినా, ఓడినా ప్రజల్లోనే ఉంటా. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటా బీజేపీ గ్రాఫ్ తగ్గించేందుకు కేసీఆర్ పెద్ద ఎత్తున కుట్ర చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి లాభపడాలని చూశారు.. కానీ చివరకు ఏమైంది? బీఆర్ఎస్ ఓడింది. బీజేపీ గ్రాఫ్ తగ్గించేందుకు కేసీఆర్ పెద్ద ఎత్తున కుట్ర చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చీల్చి లాభపడాలని చూశారు.. కానీ చివరకు ఏమైంది? బీఆర్ఎస్ ఓడింది.

కాంగ్రెస్ జోరుకు బిఆర్ఎస్ విలవిల

నియంతృత్వా పాలనకు చరమ గీతం...

చతకిలబడ్డ బిజెపి..

వరంగల్ జిల్లాలో ఏకపక్ష తీర్పు ఇచ్చిన వరంగల్ ప్రజలు..

వరంగల్ 3 డిసెంబర్(వాయిస్ టుడే) తెలంగాణ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుకుంది. వరంగల్ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో వరంగల్ తూర్పు వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గల్లో పార్టీ విజయం సాధించింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 29 మంది అభ్యర్థులు బరిలో నిలువగా వీటిలో ప్రధానంగా మూడు ప్రధాన పార్టీల మధ్యనే పోరు కొనసాగింది. వరంగల్ తూర్పులో 2,54,641, పైచిలుకు ఓట్లు ఉండగా. వాటిలో పోలైన ఓట్లు 1,69,272, పోలయి 64% శాతంగా పోలింగ్ నమోదయింది. అధికార పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొండా సురేఖ బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు మధ్యనే ఉత్కంఠ పోరు నడిచింది. వీరిలో కొండ సురేఖ విజయం సాధించారు. కొండా సురేఖ తన సమీప బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు పై 15,043 మెజార్టీతో గెలుపొందింది. కాంగ్రెస్ 66,721 రాగా బిజెపి అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు 51, 682 ఓట్లు వచ్చాయి అధికార పార్టీ టిఆర్ఎస్ అభ్యర్థికి 42 వేల 535 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు.

వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రధాన పోటీ కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్యన కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు తన తన సమీప టిఆర్ఎస్ అభ్యర్థి బి ఆర్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ పై 20వేల 27 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నర్సంపేట నియోజకవర్గంలో ప్రధానంగా కాంగ్రెస్ బి ఆర్ఎస్ మధ్యనే పోటీ కొనసాగింది కాంగ్రెస్ అభ్యర్థి దొంతు మాధవరెడ్డి తన సమీప అభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి పై 19,376 ఓట్లతో విజయం సాధించారు. వరంగల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. జిల్లాలో ప్రధానంగా టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్యనే ప్రధాన పోటీ కొనసాగింది అధికార పార్టీ టిఆర్ఎస్ అభ్యర్థులపై ఉన్న వ్యతిరేక కాంగ్రెస్కు కలిసి వచ్చింది. 2018 ఎన్నికల్లో జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. 2023 వచ్చేసరికి అభ్యర్థుల పై ఆయా నియోజకవర్గాలలో భూకబ్జాలు అవినీతి ఆరోపణలు అధికంగా ఉండడంతో ఈసారి ఎన్నికల్లో ఓటమికి కారణమైంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందానికి ఆవదులు లేకుండా పోయాయి వాడవాడల్లా విజయ విజయోత్సవాలు వైభవంగా చేసుకున్నారు.

కష్టంపై గట్టెక్కిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి....

రాజకీయ అంచనాలు పటా పంచలు... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హస్తం దే హవా కష్టంపై గట్టెక్కిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి.... భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ... రాజకీయ అంచనాలకు అందని ఫలితం....

సూర్యాపేట/హుజూర్ నగర్ , డిసెంబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజకీయ నాయకుల తలరాతలను ఓటరు దేవుళ్ళు వారి నుదుటిపై పై తమ తీర్పులతో రాసేశారు. ఎన్నికలు జరిగిపోవటం ఫలితాలు రావడం కూడా జరిగిపోయాయి. ఎగ్జిట్ ఫలితాలను తలకిందులు చేస్తూ రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ ఓటరు దేవుళ్ళు ఆదివారం సాయంత్రం తమ తీర్పును ఓటు ద్వారా తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో హస్తం పార్టీ తమ విజయ దుందుభి ఏకతాటిగా కొనసాగించింది. 11 స్థానాల్లో హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఒక స్థానంలో జిల్లాలో ఎదురులేకుండా పాలన సాగించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి అతి కష్టంపై విజయం సాధించారు. ఈ క్రమంలో జిల్లాలో హస్తం పార్టీకి తిరుగులేకుండా పోయింది. జిల్లాలో గెలిచిన 11 మంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం గమనార్హం. మాజీ పిసిసి అధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి 50 వేల మెజార్టీతో గెలుస్తానని శబదం చేసిన విషయం తెలిసిందే .ఈ క్రమంలో ఆయన 48 వేల ఓట్ల మెజార్టీతో విజయాన్ని సాధించారు. జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు మొదటి నుండి ఆధిక్యతతో కొనసాగారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రెడ్డి మధ్య విజయం దోబూచులాడింది. చివరకు 4000 ఓట్లు పైచిలుకు మెజార్టీతో జగదీశ్వర్ రెడ్డి విజయం సాధించారు. జిల్లాలో ప్రభుత్వ వ్యతిరేకత అధికార పార్టీ అభ్యర్థులపై వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించటం ఇందుకు నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీలు గతంలో లేని విధంగా బూతులు వారీగా పోల్ మేనేజ్మెంట్ చేసుకున్నారు. అభ్యర్థులు ఓటర్లకు బహుమతులను కూడా బూత్ కమిటీల ద్వారా అందజేశారు. జిల్లాలో ఫలితాలు మిశ్రమంగా వస్తాయని ప్రతి ఒక్కరు భావించారు. కానీ అనుకోని విధంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకోవటం 11 స్థానాల్లో విజయం సాధించటం జరిగిపోయాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా మొత్తం హస్తగతం అయింది. ఇకనుండి జిల్లాలో హస్తం నాయకుల హవా

కొనసాగునున్నది..." భారీ మెజార్టీతో విజయం సాధించిన ఉత్తంకుమార్ రెడ్డి" మొదటి నుండి అనుకున్న విధంగా హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి భారీ మెజార్టీ సాధించారు. 48 వేల మెజార్టీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు సరళిలో మొదటి నుండి ఉత్తంకుమార్ రెడ్డి ఆదిత్యతను కొనసాగించారు. ఉత్తంకుమార్ రెడ్డి విజయం సాధించడం పట్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీలు నిర్వహించారు. పట్టణంలో ర్యాలీలు నిర్వహించారు.

మేడిపల్లి సత్యం గెలుపుతో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

కొదురుపాక నీలోజిపల్లిలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న నాయకులు గ్రామస్తులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 03 ఆదివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల నేపథ్యంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయదుందుభి మోగిస్తూ పార్టీ కార్యకర్తలందరూ ఆనందోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం బి ఆర్ ఎస్ అభ్యర్థి సుంకే రవి శంకర్ పైన 37 వేళ ఓట్ల పైగా ఆధిక్యంతో గెలుపొందిన సందర్భంలో మండలం లోని నీలోజుపల్లి కొదురుపాక ఆర్ అండ్ ఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీలతో డిజె సౌండ్ లతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బాణాసంచా పేల్చి రంగులు చల్లుకొని అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, నాయకులు బాలగోనీ శ్రీనివాస్ ,నాగుల వంశీ ,బోలుమాల శంకర్ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

నన్ను గెలిపించిన హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నాను

డిసెంబర్ 03-2023 (వాయిస్ టుడే) హుస్నాబాద్ ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత, సిద్దిపేట లో పొన్నం ప్రభాకర్ ప్రెస్ మీట్లో లో మాట్లాడుతూ పదేళ్ల లో నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ఈ ఐదేళ్ళ లో అభివృద్ధి చేసి చూపిస్తాం.నాకు టిక్కెట్ ఇచ్చిన అధిష్టానానికి, నన్ను గెలిపించిన హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. నా గెలుపు హుస్నాబాద్ ప్రజలది. ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవాలనుకునే ప్రగతి శీల భావాలు గల హుస్నాబాద్ ప్రాంత ప్రజలది.పొన్నం ప్రభాకర్ సమస్యల పై కొట్లాడుతాడనే నమ్మకం ప్రజలకు ఉంది.ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా హుస్నాబాద్ లో సమస్యలు ఉన్నాయి అవిఅన్నీ పరిష్కారం చేసుకొని అభివృద్ధి చేస్తాన్నారు.

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని ఆశీర్వదించిన తల్లిదండ్రులు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం సాయంత్రం తన తల్లిదండ్రులు జనంపల్లి దిలీప్ రెడ్డి, శశికళల ఆశీర్వాదం పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత హైదరాబాద్ వెళ్తూ మార్గమధ్యంలో రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో గల తన స్వగృహానికి చేరుకొని తల్లిదండ్రులకు పాదాభి వందనం చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిగా తమ వద్దకు చేరుకున్న అనిరుద్ రెడ్డిని ఆయన తల్లిదండ్రులు, సోదరుడు దుష్యంత్ రెడ్డి, కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలతో అక్కున చేర్చుకుని స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనిరుద్ రెడ్డి అక్కడి నుండి నేరుగా హైదరాబాద్ కు వెళ్లారు.

మెదక్ లో మైనంపల్లి రోహిత్ విజయం

మెదక్ డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి : మెదక్ నియోజకవర్గం లో మైనంపల్లి హన్మంతరావు కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ముందు నుంచీ సవాళ్లు, ప్రతిసవాళ్లతో హాట్‌టాపిక్‌గా నిలిచిన మెదక్ లో రోహిత్ సంచలన విజయం సాధించారు. మెదక్‌పై హరీష్‌రావు స్పెషల్ ఫోకస్ పెట్టినా ఫలితం లేకపోయింది. 26 ఏళ్ల రోహిత్‌కు 87,126 ఓట్లు పోలయ్యాయి. సమీప టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి 76,969 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి పంజా విజయ్‌కుమార్‌కు 13,657 ఓట్లు పోలయ్యాయి. మైనంపల్లి రోహిత్ 10,157 మెజార్టీతో పద్మాదేవేందర్‌రెడ్డిపై గెలుపొందారు.

మెదక్ నియోజకవర్గంలో మండల పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ కార్యకర్తలు, మైనంపల్లి రోహిత్ అభిమానులు టపాసులు కాల్చుతూ, కాంగ్రెస్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు కలిసి సంబరాలు జరుపుకున్నారు.

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ ర్యాలీ

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే ప్రతినిధి : మెదక్ జిల్లా తూప్రాన్

మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దారి పొడవున ర్యాలీ తీస్తూ సంబరాలు జరుపుకున్నారు. జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ డంక మ్రోహించడంతో తూప్రాన్ మండల నాయకుల అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఆనందోత్స వాలతో జై రేవంతన్న జై జై రేవంతన్న , జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని వినాదాలు చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీలో మున్సిపల్ కౌన్సిలర్ పల్లెల రవీందర్ గుప్తా, భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేత మహేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శశి భూషణ్ రెడ్డి, ఉమర్, అనిల్, బాయికాడి వెంకటేష్, దామోదర్ రెడ్డి, విశ్వరాజ్, బొల్లు వెంకట్, అజయ్, నర్సింలు, యాదగిరి, కుమ్మరి బాలకృష్ణ, బాలేష్ గుప్తా, దేవయ్య, శేఖర్, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలే నా విజయానికి కారణం

భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తన సమీప బి.ఆర్.ఎస్ అభ్యర్థి పైల్ల శేఖర్ రెడ్డి పై, 26 వేల ఓట్ల భారీ మెజారిటీతో, గెలుపొందారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ 40 ఏండ్ల తర్వాత కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజయం సాధించడం చరిత్రను తిరగరాసినట్లైంది. కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజయం సాధించడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఏ నమ్మకంతోటైతే భువనగిరి నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తాను భువనగిరి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ భువనగిరిలోనే అందుబాటులో ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ పథకాలే తమ గెలుపుకు కారణమని ఆయన అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ,టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులై రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విజయ ప్రభంజనం తీసుకొచ్చారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ఆ నమ్మకంతోనే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై తనకు ఫోన్ కాల్ చేసిన వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

నవాబుపేట్ మండలంలో మహిళా కాంగ్రెస్ పార్టీ సంబరాలు

వాయిస్ టుడే, మహబూబ్ నగర్ జిల్లా : నవాబుపేట్ మండలం కేంద్రంలో వివిధ గ్రామాల మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినేత జనంపల్లి అనిరుద్ రెడ్డి గెలిచిన శుభ సందర్భంగా మండల కేంద్రంలో జడ్చర్ల మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మీనాక్షి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమానికి మండలాలు వివిధ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు మహిళా కాంగ్రెస్ పార్టీ మహిళలు అధిక సంఖ్యల పాల్గొన్నారు.

మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణ

జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాజర్షి షా

మెదక్ డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి : మెదక్ జిల్లాలో శాసన సభ ఎన్నికల సందర్భంగా హావేలి ఘనపూర్, వై పి ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్ నందు గెలుపొందిన ఆయా నియోజక వర్గాల అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు ఆయా నియోజక వర్గాల ఆర్.ఓ లు అందచేయడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా తెలిపారు.

మెదక్ నియోజక వర్గం నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్. రోహిత్ రావు , నర్సాపూర్ నుండి బి.ఆర్.ఎస్. అభ్యర్థిగా సునీతా లక్ష్మారెడ్డి రెడ్డి గెలుపొందారని కలెక్టర్ తెలిపారు. రెండు నియోజక వర్గాల కౌంటింగ్ పరిశీలకుల సమక్షంలో సంబంధిత ఆర్.ఓ.లు గెలుపొందిన అభ్యర్థులకు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాలు అందచేశారు. జిల్లాలో కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మీ బిడ్డనై..మీ సేవకుడినై వచ్చాను.. : ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు నియోజకవర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి..అసెంబ్లీకి పంపించడం నాకెంతో సంతోషం

- **భువనగిరి బి ఆర్ ఎస్ బహిరంగ సభలో కెసిఆర్, నా బిడ్డ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని సంబోధించినా... కెసిఆర్ పాచిక పారక ఓటమిపాలాయే కదా!!!**
- **కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలే నా విజయానికి కారణం....ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
- **ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన బీర్ల ఐలయ్య**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి): ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య,తన సమీప బి.ఆర్.ఎస్ అభ్యర్థి ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై 48 వేల 900 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు 1,21 వేల 102 ఓట్లు,పోస్టల్ బ్యాలెట్లు ఓట్లతో రాగా, సమీప అభ్యర్థి ప్రభుత్వ విప్పు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి, 71వేల 898 ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో సహా వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు బీర్ల ఐలయ్యకు 739 రాగా, 191 ఓట్లు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కలుపుకొని బీర్ల ఐలయ్యకు 49,204 ఓట్ల ఆదిక్యంతో ఆయన విజయం సాధించారు. యాదాద్రి జిల్లా ఆలేరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ 10 ఏండ్ల తర్వాత నిరుపేద బిడ్డ అయిన బీర్ల ఐలయ్య విజయం సాధించడం చరిత్రను తిరగరాసినట్లైంది. ఉన్నత వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ఢీకొట్టడం అంటే, బీర్ల ఐలయ్య ఓ కొండను ఢీ కొట్టినట్లేనని ప్రజలు భావిస్తున్నారు. బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నన్ను ఏ నమ్మకంతోటైతే భువనగిరి నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తాను ఆలేరు

నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్టలోనే అందుబాటులో ఉంటానన్నారు. తాను ఆలేరు నియోజకవర్గంలో,యాదగిరిగుట్ట ప్రజలకు ఏ హామీలు అయితే ఇచ్చానో వాటిని తప్పకుండా నెరవేరుస్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందని,ఆ పథకాలే తమ గెలుపుకు కారణమని ఆయన అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, రాహుల్ గాంధీ,టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలకు ప్రజలు ఆకర్షితులై, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విజయ ప్రభంజనం తీసుకొచ్చారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, ఆ నమ్మకంతోనే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై తనకు ఫోన్ కాల్ చేసిన వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మీ బిడ్డ నై.. మీ సేవకుడినై.. మీ ముందుకు వచ్చానని, నన్ను ఓ అమ్మ, ఓ నాన్న, ఓ అక్క, ఓ చెల్లె,ఓ అన్న,ఓ తమ్ముడు, నన్ను ఆశీర్వదించి అత్యధిక ఓట్లు వేసి నన్ను గెలిపించి, ఆలేరు నియోజకవర్గం నుండి అసెంబ్లీకి పంపించడం,తాను ఆలేరు ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని,తాను యాదగిరిగుట్ట లోనే తన సొంత ఇంటిలో ఉంటానని,మీకు ఏ ఆపద వచ్చినా, ఏ రాత్రి సమయంలోనైనా తనను కలవచ్చని, కనీసం ఫోన్ కాల్ చేసినా మీ ఇంటి ముందు నేను ఉంటానని,ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి డిసెంబర్ 03 :చొప్పదండి ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం గెలుపుతో బోయినపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండలం లోనీ పలు గ్రామాల్లో టపాసులు పేల్చి రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు మేడిపల్లి సత్యం గెలుపుకు కృషి చేసిన కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ బి సి సెల్ అధ్యక్షులు కూస రవీందర్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య, మనువాడ సింగిల్ విండో చైర్మన్ దుర్గారెడ్డి, భీమిరెడ్డి మహేశ్వర్ రెడ్డి , కట్ట లచ్చయ్య, ఉయ్యాల శ్రీనివాస్, హుస్సేన్, బాలగోని శ్రీనివాస్, రామిడి శ్రీనివాస్, బోలుమాల శంకర్, బోయిని ఎల్లేష్, నాగుల వంశీ, తదితరులు పాల్గొన్నారు.